




RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :175 | గురువారం అక్టోబర్ 15, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5





## తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

- యువత, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి..
- పెట్టుబడులకు ప్రభుత్వ భరోసా: ముఖ్యమంత్రి

తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దడంతో పాటు, రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సమాఖ్య బిజినెస్ సమ్మిట్–2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సూచించారు.

### సమాఖ్యలతో కొత్త తరానికి దిశానిర్దేశం

సమాఖ్య అనే పదానికి ఎంతో బలం ఉందని సీఎం అన్నారు. పురాతన కాలంలో వస్తు మార్పిడి పద్ధతి ద్వారా వ్యాపారాలు సాగేవని, ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార అవకాశాలను తెలుసుకోవడానికి, వాటిని అందిపుచ్చుకోవడానికి సమాఖ్యలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

మిగతాది 2లో

## సీజేపీకి రాహుల్ గాంధీ మద్దతు..

# ధన్యవాదాలు తెలిపిన టీపీసీ



మిగతాది 2లో

జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టిన సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంఘీభావం తెలిపారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని కేంద్రాన్ని విమర్శించారు. “జాతీయ జెండాను ప్రదర్శిస్తూ శాంతియుతంగా నిరసన తెలపడం నేరం కాదు. అలా చేసిన యువకులపై కేసులు పెట్టి జైలుకు పంపడం ఏంటి? రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం అందరి బాధ్యత. జంతర్‌మంతర్‌ను తిరిగి నిరసన ప్రదేశంగా సాధించుకుంటాం”

## గంగానమ్మకు పుష్పయాగం



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గ్రామదేవత గంగానమ్మకు దసరా మహోత్సవాల్లో నాలుగో రోజయిన బుధవారం పుష్పయాగం నిర్వహించారు. అమ్మవారు మహాచండి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం నుంచి గంగానమ్మ ఆలయం వరకు అమ్మవారికి రథోత్సవం జరిగింది. మహిళలు పుష్పాలతో శోభాయాత్రగా రథోత్సవంలో పాల్గొన్నారు. కోలాటం మేళతాళాలతో కన్నుల పండువగా నిర్వహించారు. సుమారు టన్ను పుష్పాలతో అమ్మవారికి పుష్పయాగం నిర్వహించారు.

## సీఎం చంద్రబాబుతో

# జనసేన నేతలు భేటీ



అమరావతి: స్థానిక ఎన్నికల్లో కూటమిలో సీట్ల సర్దుబాటుపై కీలక చర్చలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జనసేన నేతలు సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ భేటీలో నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి నిమ్మల రామానాయుడు కూడా హాజరయ్యారు. పార్టీల మధ్య సీట్ల పంపకాలపై నేతలు చర్చిస్తున్నారు.

# అధికార పక్షమైనా..

## ప్రతిపక్షమైనా అభివృద్ధిలో వివక్ష లేదు

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు.. అర్హతే ప్రామాణికం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో

## తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా

# భావించేలా సంక్షేమ పథకాలు

- అచ్చంపేట ప్రాంతానికి నాకు 46 ఏండ్ల అనుబంధం ఉంది
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- మన్ననూర్‌లో రూ.53.78 కోట్లతో 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14: తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే అదృష్టంగా భావించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.



## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



2లో

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల

# షెడ్యూల్ విడుదల



మిగతాది 2లో

# గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ కు తరలిరండి

- ‘రైజింగ్ తెలంగాణ’ లక్ష్య సాధనలో భాగస్వాములు కండి
- ‘సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ -- 2026’లో మంత్రి శ్రీధర్ బాబు



2లో

“తెలంగాణ రైజింగ్ – 2047” విజన్ కు అనుగుణంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ‘తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ 2026’లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి... ‘రైజింగ్ తెలంగాణ’ లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ‘సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ -- 2026’కు ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 15, 2026

# సంపాదకీయం

## జ్ఞానేశ్ కుమార్.. రోజురోజుకీ భారం!

హనుమంతుడు తొలుత అశోక వనాన్ని ధ్వంసం చేశాడు. తర్వాత కింకరుల్ని హతమార్చాడు. జంబుమాలీ, మంత్రి కుమారులు, సేనాధిపతులూ కుప్పకూలిపోయారు. రావణుడి కుమారుడు అక్షకుమారుడినీ బండకేసి కొట్టి చంపాడు. చివరకు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రం ప్రయోగించిన తరువాతే హనుమంతుడి ప్రతాపం తగ్గింది. గత రెండు, మూడు నెలలుగా దేశ రాజధానిలో చోటుచేసుకుంటున్న దృశ్యాలు చూస్తుంటే వాల్మీకి రామాయణంలోని సుందరకాండ ఘట్టాలు గుర్తుకు వస్తున్నాయి.

జూలై--ఆగస్టు నెలల్లో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని కాక్రోచ్ జనతా పార్టీ ఉక్కిరిబిక్కిరి చేసింది. అనేక ఎన్నికల యుద్ధాల్లో ఆరితేరిన ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రిమండలి నుంచి తొలగించడం మోదీకి అనివార్యమయింది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనకు పూనుకుంటామని సీజేపీ ప్రకటించేసరికి మోదీ సర్కార్ అప్రమత్తమైంది. రెండు రోజుల ముందే సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు, పారామిలటరీ దళాలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగంలోకి దిగాయి. దాదాపు 50వేల మంది భద్రతా సిబ్బందికి తోడుగా ప్రైవేట్ దళాలు కూడా చేరాయని అంచనా. అడుగడుగునా బారికేడ్లు. పోలీసులు లాఠీలు ఝుళిపించారు. రెండు, మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో గాలి కూడా పూర్తిగా స్తంభించినట్లు కనపడింది. సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ రంకాలను విమానంలోనే అరెస్టు చేసి వేర్వేరు ప్రదేశాలకు తరలించారు. ఢిల్లీలోనే దాదాపు 10వేల మందిని అరెస్టు చేశారు. అనేకమంది ఆన్‌లైన్ వ్యాఖ్యాతలు, కార్యకర్తల్ని కస్టడీలోకి తీసుకున్నారు. అన్ని మెట్రో స్టేషన్లనూ మూసివేశారు. ఢిల్లీకి వచ్చే రైళ్లను రద్దు చేశారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. అయినప్పటికీ కన్నాట్ పస్‌లోనూ, జంతర్ మంతర్ వద్దకు చొచ్చుకువచ్చిన యువతీ యువకులనూ నిర్బంధించారు. మీడియానూ వదలలేదు. బస్సుల నుంచి తప్పించుకుపోకుండా, వాటిలోనే ఇనుప చువ్వలతో లాకప్‌లను నిర్మించారు. దేశ రాజధానిలో యువతరంగం ఉవ్వెత్తున ఎగిస్తే ఏమి జరుగుతుందో అని ప్రభుత్వం భయపడినట్టు ఈ చర్యలతో స్పష్టమయింది.

ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో కూడా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద బ్యానర్లు కట్టారు. సుప్రీంకోర్టు ముందున్న లాయర్ల చాంబర్లలోకి ప్రవేశించి న్యాయవాదులను కూడా అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు నుంచి మండీహౌస్‌కు ఊరేగింపుగా వెళుతున్న న్యాయవాదులను అరెస్టు చేసి, యమునా కాంప్లెక్స్‌కు తరలించారు. సీనియర్ న్యాయవాది దినేశ్ ద్వివేది వారిలో ఒకరు. ఎన్నికల కమిషన్ తరఫున వాదిస్తున్న రాకేశ్ ద్వివేదీకి ఆయన స్వయానా సోదరుడు. 'అసలు సుప్రీంకోర్టులోనూ, సుప్రీంకోర్టు ముందు నిషేధాజ్ఞలు విధించేందుకు మీ అనుమతి తీసుకున్నారా?' అని సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎలాంటి సమాధానమూ ఇవ్వలేదు. తనకూ ఈ నిషేధాజ్ఞల గురించి తెలియదని ప్రభుత్వ ప్రధాన న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. న్యాయవాదుల అరెస్ట్‌ను సుప్రీంకోర్టు, హైకోర్టు బార్ అసోసియేషన్లూ, అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ ఖండించాయి. చివరకు భారత ప్రధాన న్యాయమూర్తి జోక్యంతో న్యాయవాదులను విడుదల చేశారు. జమ్మూ--కశ్మీర్‌లో ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సదుపాయాలను నిలిపివేయడం రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని అనురాధా బాసిన్ కేసులో జస్టిస్ రమణ బెంచ్ 2020లో ఇచ్చిన తీర్పును పలువురు న్యాయవాదులు ఉటంకించడంతో ఢిల్లీలో నిషేధాజ్ఞలు ఎత్తివేయాలని కేంద్రానికి సీజేఐ సూర్యకాంత్ చెప్పాల్సి వచ్చింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాపై ప్రారంభించిన ఉద్యమం వేడి సుప్రీంకోర్టుకు తగిలినట్లే కనపడుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సరైన సమయంలో జోక్యం చేసుకోలేని నిస్సహాయతే సుప్రీంకోర్టును ఆత్మరక్షణలో పడేలా చేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 12న ఇండియా కూటమి సుప్రీంకోర్టు వరకు నిరసన ఊరేగింపును నిర్వహించింది. ప్రభుత్వం దాదాపు ప్రేక్షక పాత్ర వహించింది. కాంగ్రెస్ చెబుతున్న ప్రకారం... నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ దాదాపు రెండున్నర లక్షల మంది నాలుగు గంటల పాటు న్యూఢిల్లీలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల కార్యకర్తలే కాకుండా, కాక్రోచ్ పార్టీ పిలుపునకు ప్రతిస్పందించిన విద్యార్థులు, యువజనులు, పౌర సమాజ సభ్యులూ పాల్గొనడంతో కన్నాట్ ప్లేస్ పరిసర ప్రాంతాలు జన సమ్మర్దంతో కిక్కిరిసిపోయాయి. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ తన బలం యావత్తునూ పూర్తిగా కేంద్రీకరించడంతో వివిధ రాష్ట్రాల నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వేల సంఖ్యలో ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీకి రాకపోతే అధిష్ఠానం ఆగ్రహానికి గురికావల్సి వస్తుందన్న భయం మొదటిసారి కాంగ్రెస్ నేతల్లో కనపడింది. సుప్రీంకోర్టుకు ఊరేగింపు ఒక నెపం మాత్రమేనని, మొత్తం పార్టీలో ఉద్యమ స్ఫూర్తిని, వీధి పోరాట తత్వాన్ని రగల్చడమే రాహుల్‌గాంధీ వ్యూహం అన్న విషయం విదితమయింది.

ఎడిటర్ చైతన్య

# తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కొత్త తరం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సినిమా, రాజకీయ రంగాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు వివిధ హోదాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే కాకుండా, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఇలాంటి విజయగాథలను సమాఖ్య నిక్షిప్తం చేసి, భావితరాలకు అందించాలని సూచించారు.

### 2047 లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ విజన్

2047 నాటికి స్వతంత్ర భారతదేశం వందేళ్లు పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని సీఎం పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో రాష్ట్రాల సహకారం కీలకమని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలోనే 2025లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు గుర్తుచేశారు. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

### క్యూర్ , ప్యూర్ ,రేర్ తో సమగ్ర అభివృద్ధి

తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఐటీ, సేవా రంగాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు ఉన్న ప్రాంతాన్ని ప్యూర్ (పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ)గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇక్కడ తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలను రేర్ (రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని వివరించారు. ఈ మూడు విభాగాల సమన్వయంతో రాష్ట్రంలోని పట్టణ, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచాలి

ప్రస్తుతం దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా ఐదు శాతంగా ఉందని సీఎం తెలిపారు. ఈ వాటాను పది శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ, ప్రపంచస్థాయి వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు వందల ఏళ్ల క్రితమే దేశవిదేశాల నుంచి వచ్చే వ్యాపారవేత్తలకు హైదరాబాద్‌లోని చార్మినార్ ఒక ముఖ్యమైన ల్యాండ్‌మార్క్‌గా నిలిచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం వ్యాపార రంగానికి హైటెక్ సిటీ మరో కీలక గుర్తింపుగా మారిందన్నారు. రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంలో పారిశ్రామికవేత్తలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### సర్వీస్ ప్రొవైడర్ల నుంచి గ్లోబల్ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఇప్పటివరకు తెలంగాణకు చెందిన అనేక మంది కార్పొరేట్ కంపెనీలకు సేవలందించే దిశగా ఎక్కువగా ఉన్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై మన ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలు స్వయంగా పెట్టుబడులు పెట్టి, వ్యాపారాలను విస్తరించి, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక పారిశ్రామికవేత్తలు ప్రపంచ మార్కెట్లలో పోటీపడే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

### మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్న దేశాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయని సీఎం పేర్కొన్నారు. అందువల్ల మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణలో మహిళలకు రూ.61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు వెల్లడించారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో మహిళలను యజమానులుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడంతో పాటు వ్యాపార రంగంలోనూ కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడే మంచి విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని, పెట్టుబడిదారులకు పూర్తి భరోసా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దడంలో సమాఖ్యలు కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# అధికార పక్షమైనా..

## ప్రతిపక్షమైనా అభివృద్ధిలో వివక్ష లేదు

మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ కుటుంబం ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాలకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పరిమితమైతే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా చూస్తోందని అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర పరిశ్రమలు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు.

క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు.

ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారి చేతుల మీదుగా తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి, సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు నిబంధనల ప్రకారం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఉన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం సుమారు 440 కోట్ల రూపాయిలు ఖర్చు చేశామని మంత్రి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ ఎండీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూచౌదరి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో లబ్దిదారులు స్నేహ, శివకుమారి, రెహ్మాతి తదితరులు మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని, ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. అనంతరం ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపు జరిగింది.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఈమేరకు షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

'పుర' ఎన్నికలు..

నామినేషన్ల గడువు: అక్టోబరు 18
ఉపసంహరణ గడువు: అక్టోబరు 21
పోలింగ్ తేదీ: అక్టోబరు 28
ఓట్ల లెక్కింపు: అక్టోబరు 30
ఎంపీటీసీ, జడ్పీటీసీ..
నోటిఫికేషన్: అక్టోబరు 19
నామినేషన్ల గడువు: అక్టోబరు 23
ఉపసంహరణ గడువు: అక్టోబరు 27
ఎన్నికల తేదీ: నవంబరు 3
ఓట్ల లెక్కింపు: నవంబరు 5

మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు..

గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి విడత, 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుంది.

తొలి విడత..
నోటిఫికేషన్: నవంబరు 13
నామినేషన్ల గడువు: నవంబరు 17
ఉపసంహరణ గడువు: నవంబరు 21
పోలింగ్ తేదీ: నవంబరు 26

రెండో విడత..
నోటిఫికేషన్: నవంబరు 16
నామినేషన్ల గడువు: నవంబరు 20
ఉపసంహరణ గడువు: నవంబరు 24
పోలింగ్ తేదీ: నవంబరు 29

మూడో విడత..
నోటిఫికేషన్: నవంబరు 19
నామినేషన్ల గడువు: నవంబరు 23
ఉపసంహరణ గడువు: నవంబరు 27
పోలింగ్ తేదీ: డిసెంబరు 2

# గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ కు తరలిరండి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, నూతన పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యాపారాలకు అనుకూల వాతావరణం కల్పించడంపై దృష్టి సారించామన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ మరింత కీలక పాత్ర పోషించేలా పరిశ్రమలు, నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఐటీ, సాంకేతిక రంగాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ తయారీ రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగం, అధునాతన తయారీ లాంటి రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలను విస్తరించేందుకు తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి నేతృత్వంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా పూలను పూజించే గొప్ప సాంప్రదాయం మన తెలంగాణలో ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అత్యంత కీలక పాత్ర వహించే సచివాలయ ఉద్యోగులు ఈ బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు అనంతరం సచివాలయ మహిళా ఉద్యోగులు అధికారులు తమ కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# సీజేపీకి మద్దతు.. రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

అని రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

రాహుల్ గాంధీ పోస్ట్‌పై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందిస్తూ కాంగ్రెస్ నేతకు ధన్యవాదాలు తెలిపారు. జంతర్ మంతర్‌ను ధర్నా వేదికగా డీనోటిఫై చేస్తూ దిల్లీ పోలీసులు (ణవశ్రీష్ట్రఅ జూశీశ్రీఅఎవ) ఇటీవల ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే సీజేపీ ముఖ్య నేతలు జంతర్ మంతర్ వద్దకు చేరుకుని నిరసనలకు యత్నించారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

# జనసేనలో చేరిన వంగవీటి రాధాకృష్ణ



మంగళగిరి: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీ (జీఖఅఖంవఅఖ్ఖుతీఎ)లో చేరారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్(ఖ్ఖుఖఖ్ఖుశ్రీఖ్ఖుఅ) ఆయనకు కండువా కప్పి తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బుధవారం సాయంత్రం పార్టీలో చేరేందుకు వంగవీటి రాధా జనసేన కేంద్ర కార్యాలయానికి రాగా.. పవన్ ఆయన్ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని స్వాగతం పలికారు. అనంతరం ఆయన తన అనుచరులను పవన్‌కు పరిచయం చేశారు. ప్రతి ఒక్కరినీ పలకరించిన పవన్.. వారితో ఫొటోలు దిగారు. జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం కలసికట్టుగా పని చేద్దామని, ప్రజాసేవలో సమష్టిగా ముందుకెళ్దామని ఈ

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 15, 2026

# అచ్చంపేట నియోజకవర్గంలో రూ. 70.02 కోట్ల విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**హైదరాబాద్ 14 అక్టోబర్ జన తెలంగాణ**

అచ్చంపేట నియోజకవర్గంలో రూ. 70.02 కోట్ల విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి ,విధ్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య విస్తరణతో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం లక్ష్యంగా తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎ+ఖ్రాణజూ) చేపట్టిన రూ. 70.02 కోట్ల విలువైన విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం శంకుస్థాపన చేశారు.

రూ. 70.02 కోట్లతో ఆరు కీలక విద్యుత్ ప్రాజెక్టులు

అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో మొత్తం ఆరు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయగా, వీటిలో డివిజన్ కార్యాలయ నిర్మాణం, కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, అమ్రాబాద్‌లో 220/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం ప్రధానమైనవి.

1. అచ్చంపేట డివిజన్ కార్యాలయం

అచ్చంపేట మండలంలో రూ. 1.20 కోట్ల వ్యయంతో డివిజన్ కార్యాలయాన్ని నిర్మించనున్నారు. దీని ద్వారా విద్యుత్ పరిపాలన, నిర్వహణ, వినియోగదారుల సేవలకు సంబంధించిన కార్యకలాపాలకు అవసరమైన కార్యాలయ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

2. గజారా (తిప్పారెడ్డిపల్లి) 33/11 కేవీ సబ్‌స్టేషన్

వంగూరు మండలంలో రూ. 3.29 కోట్ల వ్యయంతో 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా నాలుగు గ్రామాల్లోని సుమారు 1,500 మంది విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది.

3. అచ్చంపేట (ఖ్రాణూ) 33/11 కేవీ సబ్‌స్టేషన్

అచ్చంపేట మండలంలో రూ. 1.28 కోట్ల వ్యయంతో 8 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ఎనిమిది గ్రామాల్లోని సుమారు 7,100 మంది వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

4. సిద్ధాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్

అచ్చంపేట మండలంలో రూ. 2.62 కోట్ల వ్యయంతో 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ఐదు గ్రామాల్లోని సుమారు 1,010 మంది వినియోగదారులకు ప్రయోజనం కలగనుంది.

5. రామాజిపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్

బల్మూరు మండలంలో రూ. 2.63 కోట్ల వ్యయంతో 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ఐదు గ్రామాల్లోని సుమారు 1,950 మంది వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుంది.



6. అమ్రాబాద్ 220/33 కేవీ సబ్‌స్టేషన్

ఈ ప్రాజెక్టులో భాగంగా అమ్రాబాద్ మండలంలో రూ. 59 కోట్ల వ్యయంతో 220/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మించనున్నారు. ఇందులో 50 ఎంవీఏ, 31.5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 1.5 కిలోమీటర్ల 220 కేవీ విద్యుత్ లైన్, ఐదు 33 కేవీ ఫీడర్ల ఏర్పాటు ప్రతిపాదించారు.

ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా అచ్చంపేట, అమ్రాబాద్, పదర మండలాల విద్యుత్ సరఫరా వ్యవస్థకు బలం చేకూరడంతో పాటు, పరిసర ప్రాంతాల్లోని ఏడు 33/11 కేవీ సబ్‌స్టేషన్లపై లోడ్ తగ్గించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

విద్యుత్ వ్యవస్థకు కలగనున్న ప్రయోజనాలు

కొత్త సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటు ద్వారా ప్రాంతీయ విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యం పెరగనుంది. ముఖ్యంగా:

విద్యుత్ లోడ్‌ను సమర్థంగా పంపిణీ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

అధిక లోడ్ కారణంగా తలెత్తే సమస్యలను తగ్గించేందుకు వీలవుతుంది.

వోల్టేజ్ స్థాయిలను మెరుగుపరిచేందుకు, సాంకేతిక విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు దోహదపడుతుంది.

వ్యవసాయ, గృహ, వాణిజ్య వినియోగదారులకు మరింత నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేయవచ్చు.

డిసెంబర్ 2023 నుంచి అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ రంగ అభివృద్ధి

డిసెంబర్ 2023 నుంచి అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కలిపి మొత్తం రూ. 339.68 కోట్లు వెచ్చించారు. ఇందులో పంపిణీ మౌలిక సదుపాయాల కోసం రూ. 74.25 కోట్లు, సంక్షేమ పథకాల కోసం రూ. 265.43 కోట్లు ఖర్చు చేశారు.

ఈ కాలంలో మూడు కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, ఐదు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 1,219 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు 403.39 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశారు. అదనంగా 5,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశారు.

ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ద్వారా 42,149 మంది రైతులు, గృహజ్యోతి పథకం ద్వారా 37,647 గృహాలు లబ్ధి పొందాయి.

నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యుత్ రంగానికి రూ. 1,014.88 కోట్ల వ్యయం

డిసెంబర్ 2023 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం మొత్తం రూ. 1,014.88 కోట్లు వెచ్చించారు. ఇందులో మౌలిక సదుపాయాల కోసం రూ. 253.31 కోట్లు, సంక్షేమ పథకాల కోసం రూ. 761.57 కోట్లు ఖర్చు చేశారు.

ఈ కాలంలో ఎనిమిది కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 30 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 5,177 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. అలాగే 1,252.20 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసి, 15,576 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశారు. గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో 1,15,269 గృహాలు లబ్ధి పొందాయి.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 3,477 కోట్ల పెట్టుబడులు

డిసెంబర్ 2023 నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు మొత్తం రూ. 3,477 కోట్లు వెచ్చించారు. ఇందులో పంపిణీ మౌలిక సదుపాయాల కోసం రూ. 996.29 కోట్లు, సంక్షేమ పథకాల కోసం రూ. 2,480.51 కోట్లు ఖర్చు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగంలో రూ. 39,951 కోట్ల వ్యయం

డిసెంబర్ 2023 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఎ+ఖ్రాణజూ, ఎ+చీ్రాణజూ పరిధిలో విద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం మొత్తం రూ. 39,951 కోట్లు వెచ్చించారు. ఇందులో మౌలిక సదుపాయాల కోసం రూ. 7,257 కోట్లు, సంక్షేమ పథకాల కోసం రూ. 32,694 కోట్లు ఖర్చు చేశారు.

ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 174 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 713 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 1,09,897 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు 40,282 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశారు. అదనంగా 2,54,247 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడం, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను విస్తరించడం, వ్యవసాయ మరియు గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం లక్ష్యంగా ఎ+ఖ్రాణ-జూ తన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది.

ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ , కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్సీ, ఆదర్శ సురభి ఇన్‌చార్జి కలెక్టర్ (వనపర్తి కలెక్టర్) ,ఎ+ఖ్రాచీ్రాజూ సీఎండీ డి. కృష్ణ భాస్కర్, ఐఏఎస్ , ఎ+ఖ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్ సలోని ఛాబ్రా, సబ్ కలెక్టర్, అచ్చంపేట, ఖ్రూా, డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నరసింహులు సీఈ (రూరల్) బాలస్వామి నాగర్‌కర్నూల్ ఎస్ఈ కె.వి. నరసింహారెడ్డి సుధాకర్, డివిజనల్ ఇంజనీర్ (డీఈ), తదితర అధికారులు

# వచ్చే దసరా నాటికి మొదటి దశ ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేస్తాం-

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

మొదటి దశలో కేటాయింపులు జరిగిన ఇందిరమ్మ ఇళ్లను ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని ఐటి, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఏళ్ల తరబడి నిర్మాణాలు కొనసాగేవని అటువంటి పరిస్థితి ఇప్పుడు ఉండదని ఆయన అన్నారు. బుధవారం నాడు ఘట్కేసర్ మండలం పోచారంలో 480 మందికి కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు. రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగేలేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ టవర్స్ కు రోడ్లు, మంచినీటి



సదుపాయం, లిఫ్ట్ లాంటి మౌలిక సదుపాయాలను గడువులోగా పూర్తి చేస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ ఇచ్చిన మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, తెల్ల రేషన్ కార్డులపై ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఇళ్లు లేని పేదలకు వారి సొంత నియోజకవర్గం పరిధిలోనే ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. అత్యంత విలువైన భూముల్లో వీటిని నిర్మిస్తున్నామని వివరించారు. పోచారం ప్రాంతంలో సింగిల్ బెడ్ రూం కొనాలన్న రూ.40 లక్షలు ఖర్చవుతుందని అటువంటిది ఆరు లక్షలు భరిస్తే అంతకంటే విలువైన ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు దీన్నొక యజ్ఞంలా చేపట్టారని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇళ్ల కేటాయింపులు అత్యంత పారదర్శకంగా మానవ ప్రమేయం లేకుండా లాటరీ పద్ధతిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 25 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తామని వివరించారు.

# శ్రీ దేవి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నప్రసాద వితరణ

**అమ్మవారిని దర్శించుకున్న బిజెపి కార్పొరేటర్ కేపీపీ చంద్ర**

**కరీంనగర్ అక్టోబర్ 14 జన తెలంగాణ**



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 'శ్రీ దేవి యువసేన' ఆధ్వర్యంలో 19వ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్నాయి . నిత్య పూజా కార్యక్రమాలతో దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణలతో ప్రాంగణమంతా భక్తిపారవశ్యంతో, కోలాహలంగా మారింది. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున ఎల్ ఎం డి కాలనీ, రామ్‌లీలా మైదాన్ ప్రాంగణంలో భక్తుల కోసం 'మహా అన్నప్రసాదం' వితరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ఏర్పాటు చేశారు. కరీంనగర్ బిజెపి కార్పొరేటర్ కే పీపీ చంద్ర గారు శ్రీ దేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక భక్తులతో కలసి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఏపీపీ చంద్ర మాట్లాడుతూ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దేవి యువసేన సభ్యులు ఎంతో నిష్ఠతో, భక్తితో ప్రజలకు అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయమన్నారు అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ దేవి యువసేన కుటుంబ సభ్యులు, నిర్వాహకులు కొత్తూరి శ్రీనివాస్, బట్టు కరుణాకర్, కడార్ల శ్రీనివాస్, ప్రదీప్ , భవాని దీక్షపరులు , పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

**కూకట్పల్లి అక్టోబర్ 14 జన తెలంగాణ**



దసరా నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని అల్లాపూర్‌లోని శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, లక్ష్మణ్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, దసరా నవరాత్రులు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్రమైన పర్వదినాల్లో అన్నదానం చేయడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా, మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, తిరుపతి, నరసింహ యాదవ్, అబ్దుల్లా, జమీర్, వాసు, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండీఏ కార్యాలయంలో...

**ఘనంగా బతుకమ్మ వేడుకలు**



**హైదరాబాద్, అక్టోబర్ 14, జన తెలంగాణ**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) కార్యాలయంలో నేడు, అక్టోబర్ 14, 2026న బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

హెచ్ఎండీఏ మహిళా అధికారులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంప్రదాయ పుష్పాల పండుగైన బతుకమ్మ వేడుకలు రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వానికి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి.

ఈ కార్యక్రమానికి హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్) మరియు కార్యదర్శి (ఎఫ్ఏసీ) శ్రీవత్స కోట, ఐఏఎస్, ఇతర సీనియర్ అధికారులు హాజరై, వేడుకల్లో పాల్గొన్న మహిళా అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళా అధికారులు, సిబ్బంది ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వేడుకలు పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును కాపాడటంలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను ఈ వేడుకలు చాటిచెప్పాయి.

# గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ కు తరలిరండి

**'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వాములు కండి**

**'సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ -- 2026'లో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**



'తెలంగాణ రైజింగ్ - 2047' విజన్ కు అనుగుణంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ 2026'లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి... 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ -- 2026'కు ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, నూతన పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యాపారాలకు అనుకూల వాతావరణం కల్పించడంపై దృష్టి సారించామన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ మరింత కీలక పాత్ర పోషించేలా పరిశ్రమలు, నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఐటీ, సాంకేతిక రంగాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ తయారీ రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగం, అధునాతన తయారీ లాంటి రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలను విస్తరించేందుకు తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ :

**డిజిపి సి. వి . ఆనంద్**

**- డిజిపి కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు**

**- బతుకమ్మ ప్రకృతిని ఆరాధించే పండుగ**

**- ఆత్మీయతకు, రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీక: డిజిపి**



**హైదరాబాద్, అక్టోబరు 14: జన తెలంగాణ**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని డిజిపి సి. వి. ఆనంద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బోనాలు, బతుకమ్మ పండుగలకు విశేష ప్రాధాన్యం ఉందన్నారు. బుధవారం డిజిపి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. చిన్నతనంలో అమ్మమ్మ ఇంట్లో బతుకమ్మ ఆడిన రోజులను గుర్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా దసరా పండుగను వివిధ సంప్రదాయాలతో నిర్వహిస్తారని, గుజరాత్‌లో దాండియా ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తే.. తెలంగాణలో గౌరమ్మను పూజిస్తూ బతుకమ్మను జరుపుకోవడం ప్రత్యేకత అని వివరించారు.

బతుకమ్మ ప్రకృతిని ఆరాధించే పండుగ అని పేర్కొన్న ఆయన.. ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ వేడుకలు ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొంటూ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిజిపి సి వి ఆనంద్ తో పాటుగా డిజి (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, డిజి (ఆర్గనైజేషన్) స్వాతి లక్రా, ఎ డి జి అకున్ సబర్వాల్, మల్టీ జోన్- × ఐ జి చంద్రశేఖర్‌రెడ్డి, ఐ జి రోడ్ సేఫ్టీ రమేష్ నాయుడు తో పాటుగా సీఐవోలు, ఎ ఓ లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 15, 2026

# ఉప్పల్ స్టేడియంలో భారత్--వెస్టిండీస్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా బతుకమ్మ, కళారూపాలు, పర్యాటక ఆకర్షణలను ప్రదర్శించిన తెలంగాణ పర్యాటక శాఖ

**హైదరాబాద్, అక్టోబర్ 14, జన తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని, పర్యాటక ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేసే లక్ష్యంతో, తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 14, 2026న హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్--వెస్టిండీస్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ వైభవాన్ని క్రికెట్ స్టేడియంలో ప్రదర్శించారు. బతుకమ్మ సంప్రదాయాలు, వేడుకల ద్వారా రాష్ట్ర ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును క్రికెట్ అభిమానులకు పరిచయం చేశారు. ప్రకృతితో మానవ సంబంధం, సామూహిక భాగస్వామ్యం, తెలంగాణ ప్రజల జీవన విధానంలో అంతర్భాగమైన సాంస్కృతిక విలువలను బతుకమ్మ పండుగ ప్రతిబింబించింది.

స్థానిక కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ జానపద కళారూపాలు ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. తెలంగాణకు ప్రత్యేకమైన జానపద సంగీతం, నృత్యాలు, సాంప్రదాయ కళాప్రదర్శనలను ఆవిష్కరించారు. క్రీడా ఉత్సాహానికి సాంస్కృతిక వైభవాన్ని జోడిస్తూ, క్రికెట్ అభిమానులకు క్రీడలు, సంస్కృతి, వినోదం కలగలిసిన ప్రత్యేక అనుభూతిని అందించారు.

పర్యాటక ప్రచార కార్యక్రమంలో భాగంగా, మ్యాచ్ విరామ సమయంలో తెలంగాణ పర్యాటక శాఖ రూపొందించిన పర్యాటక ప్రచార చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ చిత్రంలో రాష్ట్రంలోని చారిత్రక కోటలు, వారసత్వ కట్టడాలు, ప్రసిద్ధ దేవాలయాలు, ప్రకృతి సౌందర్యంతో అలరించే పర్యాటక ప్రాంతాలు, ప్రత్యేక సాంస్కృతిక అనుభవాలు, బతుకమ్మ పండుగ వైభవం వంటి విశేషాలను ప్రదర్శించారు. తెలంగాణలోని వైవిధ్యభరితమైన పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, రాష్ట్రాన్ని సందర్శించేలా పర్యాటకులను ప్రోత్సహించడం ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం.

అంతర్జాతీయ స్థాయి క్రీడా వేదికను సాంస్కృతిక మరియు పర్యాటక ప్రచారానికి వినియోగించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర సంప్రదాయాలు, వారసత్వ సంపదను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేయడానికి పర్యాటక శాఖ కృషి చేసింది. పర్యాటక ప్రచారానికి వినూత్న వేదికలను వినియోగిస్తూ రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత గుర్తింపు తీసుకురావాలనే శాఖ లక్ష్యాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ రాష్ట్ర జీవన సంప్రదాయాలను ప్రోత్సహించడం, స్థానిక కళాకారులకు గుర్తింపు కల్పించడం, చరిత్ర, వారసత్వం, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైవిధ్యంతో కూడిన పర్యాటక గమ్యస్థానంగా తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పడం కొనసాగిస్తోంది.

# నాణ్యతా ప్రమాణాల్లో టీజీఎస్పీడీసీఎల్ సరికొత్త మైలురాయి

**హైదరాబాద్ । అక్టోబర్ 14, జన తెలంగాణ**

**నాలుగు అంతర్జాతీయ నాణ్యతా గుర్తింపులు.. విద్యుత్ పంపిణీ రంగంలో మరో ముందడుగు**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా గుర్తింపులు స్వీకరించిన సీఎండీ జితేష్ పాటిల్**

విద్యుత్ పంపిణీ రంగంలో నాణ్యతా ప్రమాణాల అమలు, సమాచార భద్రత, స్టోర్స్ నిర్వహణ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎ+ఖూణజూ) మరో కీలక మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా సంస్థకు నాలుగు నాణ్యతా గుర్తింపులు లభించాయి. నాణ్యతా నిర్వహణకు సంబంధించి ఖూ 9001, సమాచార భద్రతకు ఖూ 27001, స్టోర్స్ నిర్వహణలో జపనీస్ 5ూ విధానం, వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నందుకు క్వాలిటీ మార్క్ గుర్తింపులు దక్కాయి. సంస్థలో నిర్వహణ సామర్థ్యం, సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలకు ఈ గుర్తింపులు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ ఐఏఎస్ ఈ నాలుగు గుర్తింపులను స్వీకరించారు. ఖూ ఆడిటర్ శివయ్య సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నర్సింహులు, కంపెనీ సెక్రటరీ అనిల్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ (రూరల్) బాలస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

నాణ్యతా నిర్వహణకు ఖూ 9001

సంస్థలోని కార్యాలయాలు, వివిధ విభాగాల్లో నాణ్యతా నిర్వహణ విధానాలను సమర్థంగా అమలు చేయడం, రికార్డుల నిర్వహణ, అంతర్గత నియంత్రణ, పర్యవేక్షణ, కార్యాచరణ ప్రక్రియలను మెరుగుపరచడం, నిరంతర అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలకు సంబంధించి ఖూ 9001 గుర్తింపు లభించింది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా విధులను నిర్వహిస్తూ, సేవల నాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగుపరచడానికి ఈ ప్రమాణం దోహదపడుతుంది. సంస్థలో జవాబుదారీతనం పెంపొందించడంతోపాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన నిర్వహణ విధానాలకు ఇది ప్రాధాన్యతనిస్తుంది.

సమాచార భద్రతకు పెద్దపీట

ప్రస్తుత డిజిటల్ యుగంలో సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థకు సంబంధించిన ఐటీ నెట్‌వర్క్‌లు, కీలక సమాచారం, డేటా పరిరక్షణ, సమాచార ప్రాప్యతపై నియంత్రణ, సైబర్ ముప్పుల నిర్వహణ వంటి అంశాల్లో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తున్నందుకు ఖూ 27001 గుర్తింపు లభించింది. సంస్థ సమాచార గోప్యత, సమగ్రతను కాపాడటంతోపాటు అవసరమైన సమయంలో సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఈ ప్రమాణం ఉపయోగపడుతుంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ గుర్తింపు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

స్టోర్స్ నిర్వహణలో జపనీస్ 5ూ విధానం

విద్యుత్ పంపిణీ వ్యవస్థకు అవసరమైన పరికరాలు, సామగ్రి నిల్వ, వాటి నిర్వహణలో క్రమశిక్షణను పెంపొందించేందుకు జపాన్‌లో అభివృద్ధి చేసిన 5ూ విధానాన్ని అమలు చేయడం ద్వారా మరో గుర్తింపు లభించింది. స్టోర్స్‌లో పరిశుభ్రత, క్రమబద్ధీకరణ, ప్రమాణీకరణ, క్రమశిక్షణ, నిరంతర అభివృద్ధికి ఈ విధానం ప్రాధాన్యతనిస్తుంది. విద్యుత్ సరఫరా, నిర్వహణ పనులకు అవసరమైన సామగ్రిని సక్రమంగా నిల్వ చేయడం, సులభంగా గుర్తించడం, నిల్వల వివరాలను పక్కాగా నిర్వహించడం, అవసరమైన సమయంలో వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో ఈ విధానం కీలకంగా ఉంటుంది. తద్వారా నిర్వహణ పనుల్లో జాప్యాన్ని తగ్గించి, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

నాణ్యమైన సేవలకు క్వాలిటీ మార్క్

వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సేవలు అందించేందుకు గత ఐదేళ్లుగా టీజీఎస్పీడీసీఎల్ చేస్తున్న కృషికి గుర్తింపుగా క్వాలిటీ మార్క్ లభించింది. విద్యుత్ సేవల నాణ్యత, కార్యనిర్వహణ సామర్థ్యం, సేవల్లో నిరంతర మెరుగుదల, వినియోగదారుల సంతృప్తికి సంస్థ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ గుర్తింపు ప్రతిబింబిస్తోంది. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సంస్థ చేపడుతున్న చర్యలకు ఇది ప్రోత్సాహాన్నివ్వనుంది.

ప్రభుత్వ ప్రోత్సాహం.. ఉద్యోగుల సమష్టి కృషి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం విద్యుత్ రంగ అభివృద్ధి, మౌలిక సదుపాయాల బలోపేతం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలకు ఈ గుర్తింపులు ప్రాధాన్యతను చేకూర్చాయి.

సంస్థలోని అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ నాణ్యతా ప్రమాణాలను పాటించడం, సమాచార భద్రతను బలోపేతం చేయడం, స్టోర్స్ నిర్వహణను క్రమబద్ధీకరించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాల్లో చేస్తున్న కృషికి ఈ గుర్తింపులు ప్రతిఫలంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల అంకితభావం, సమష్టి కృషితోనే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి.

భవిష్యత్తులోనూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం, నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం, వినియోగదారుల సంతృప్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా టీజీఎస్పీడీసీఎల్ ముందుకు సాగుతోంది. నాలుగు నాణ్యతా గుర్తింపులు సంస్థకు గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించేందుకు స్ఫూర్తినిస్తున్నాయి. నాణ్యతను కేవలం ధ్రువపత్రాలకే పరిమితం చేయకుండా, ప్రతి ప్రక్రియలో క్రమశిక్షణను, ప్రతి పనిలో జవాబుదారీతనాన్ని, ప్రతి సేవలో నిబద్ధతను పాటిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవడమే సంస్థ ముందున్న లక్ష్యమని సీఎండీ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పిన బతుకమ్మ సంబరాలు -- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు**



**హైదరాబాద్, అక్టోబర్ 14: జన తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (ఎ+ఖూ ఖూంంశీఎఱఖ్ఱశీఅ) మహిళా విభాగం ఆధ్వర్యంలో టీజీవో (ఎ+ఖూ) భవన్, గృహకల్ప కాంప్లెక్స్, నాంపల్లి, హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ దీపా రెడ్డి నాయకత్వంలో, కన్వీనర్ జె. సుజాత, కోశాధికారి శాంతిశ్రీ సమన్వయంతో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ బతుకమ్మ పాటలు, మహిళల సందడి, సమష్టి భాగస్వామ్యంతో టీజీవో భవన్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను కొలుస్తూ, పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ మంత్రివర్యులు శ్రీమతి దనసిరి అనసూయ సీతక్క, పంచాయతీరాజ్ డ రూరల్ డెవలప్మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటూ, తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచటంలో అందరూ భాగస్వామ్యమై తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలుపుదన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ పాల్గొని మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను, ఆత్మీయతను మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బతుకమ్మ పండుగ ప్రత్యేకమైన సాంస్కృతిక గుర్తింపును సంపాదించుకుంది. తెలంగాణ అస్తిత్వానికి, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల జీవన సంస్కృతిలో విడదీయలేని భాగంగా కొనసాగుతోంది. మహిళలు ఐక్యంగా పాల్గొని సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలిచింది.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం మహిళా ఉద్యోగుల్లో ఐక్యతా భావాన్ని, పరస్పర స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేసింది. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడం, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, పూల పండుగ వైభవం ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని పేర్కొన్నారు.

ఈ బతుకమ్మ వేడుకల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలకు చెందిన టీజీవో సంఘం ప్రతినిధి బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. మహిళా ఉద్యోగులు, వివిధ జిల్లాల ప్రతినిధుల సమష్టి భాగస్వామ్యంతో వేడుకలు అంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:

డాక్టర్ దీపా రెడ్డి

చైర్మన్, మహిళా విభాగం

శ్రీమతి జె. సుజాత, కన్వీనర్, శ్రీమతి శాంతిశ్రీకోశాధికారి, మహిళా విభాగం శిరీష, డా నవీన్ జ్యోతి, పూనమ్, కిరణ్మయి జయశ్రీ, ఎంజుల రెడ్డి, గద్వాల అనిత, సబితా, లావణ్య, సునీత జోషి, , అలివేలు, కవిత, గోరేటి అరుణ, శ్రీలీల, రమాదేవి, షీలా,

అలాగే ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, డా రామ రావు, ఎ.ఎ. కృష్ణ యాదవ్, గండూరి వెంకటేశ్వర్లు, శౌకత్ హుస్సేన్, శ్రీనేష్ కుమార్, నిరంజన్ రెడ్డి, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖూ 9001:2015 లీడ్ ఆడిటర్ శిక్షణ పూర్తి చేసిన ఎ+ఖూణజూ కంపెనీ సెక్రటరీ అనిల్ కుమార్



**హైదరాబాద్ । అక్టోబర్ 14, జన తెలంగాణ**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి సమక్షంలో, ఎ+ఖూణజూ సీఎండీ గారి చేతుల మీదుగా కంపెనీ సెక్రటరీ ఓరుగంటి అనిల్ కుమార్ గారికి ఖూ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో లీడ్ ఆడిటర్ శిక్షణ పూర్తి చేసినందుకు సంబంధించిన సర్టిఫికెట్ అందజేశారు.

# ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో వెలిచాల రాజేందర్‌రావు భేటీ

**కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ**

**వివిధ అంశాలపై చర్చించిన వెలిచాల రాజేందర్ రావు**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఢిల్లీలో బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, ఉత్తరప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సహురాన్ పూర్ లోక్‌సభ సభ్యుడు ఇమ్రాన్ మసూద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరిస్తున్న కార్యాచరణ గురించి మల్లికార్జున ఖర్గే కు రాజేందర్‌రావు వివరించారు.

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్షేత్రస్థాయిలో చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించిన అంశాల గురించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు వివరించారు. అదేవిధంగా కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించేందుకు కృషి చేశానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.

పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో..

కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాజేందర్‌రావు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నామని మల్లికార్జున ఖర్గేకు వివరించారు.

కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కరీంనగర్ నియోజకవర్గంలో మరింత కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతతో పాటు రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచనలు చేశారని రాజేందర్ రావు తెలిపారు.

# ఆటో పట్టుబడిన గంజాయి..

**500 గ్రాముల గంజాయి స్వాధీనం..**



**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

మదాపూర్ టేక్ మహేంద్ర గేట్ నెంబరు 3 హైటేక్ సీటి ప్రాంతంలో నలుగురు వ్యక్తులు ఆటోలను, బైకులో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఏ, ఎఱ .రమేష్ సిబ్బంది కలిసి గంజాయిని పట్టుకున్నారు.

ఈ కేసులో గంజాయితో పాటు ఆటో, బైక్‌ను నలుగురు వ్యక్తులను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల్లో అబ్దల్ అజీమ్(24), మీర్ మన్సూర్ అలీ(22), సయ్యద్ అజీమ్ (23), సయ్యద్ సోహల్(22) అరెస్టు చేశారు.

గంజాయిని నిందితులను, ఆటో, బైక్‌ను మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ రమేస్ తెలిపారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 15, 2026

# ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం చాలా ఉంది

**ూూపీూఖన్ూ బిజినెస్ సమ్మిట్-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

ఆధునిక కాలంలో వస్తున్న మార్పులను తెలుసుకోవడానికి అంది పుచ్చుకోవడానికి సమాఖ్యలు ఉపయోగపడుతాయన్నారు కొత్త తరం అభివృద్ధి చెందాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం సినిమా, రాజకీయ రంగాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి వివిధ హోదాల్లో రాణించారు ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాదు.. అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు సక్సెస్ స్టోరీస్ ను సమాఖ్య నిక్షిప్తం చేసి కొత్త తరానికి అందించాలనీ 2047 నాటికి స్వతంత్ర భారతం వందేళ్లు పూర్తి చేసుకోబోతుందన్నారు ప్రధాని మోదీ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారు అని పేర్కొన్నారు ఇందుకు రాష్ట్రాల సహకారం అవసరం అని ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అభివృద్ధి విషయంలో కాదనీ అందుకే 2025 లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసుకున్నాం 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది మా లక్ష్యం. అన్నారు ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాన్ని జఖ=ఙు, గ్రాఖ=ఙు, ూూ=ఙు అని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని జఖ=ఙు -- కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా అభివృద్ధి చేస్తున్నాం. అని వెల్లడించారు ఇక్కడ ఐటీ, సేవా రంగాలు, అత్యాధునిక టెక్నాలజీ, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తున్నాం.ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్




రోడ్డు వరకు ఉన్న ప్రాంతాన్నిూాఖ=ఙు పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీగా అభివృద్ధి చేసుకుంటున్నాం. అని ఈ ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహిస్తాం.మిగిలిన గ్రామీణ ప్రాంతాలను ూూ=ఙు -- రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీగా అభివృద్ధి చేస్తున్నాం. అని పేర్కొన్నారు ఇక్కడ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం ఇస్తాం.తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం.ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ 5 శాతం కంట్రిబ్యూట్ చేస్తోంది. దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. అని తెలిపారు నాలు వందల ఏళ్ల క్రితమే దేశ విదేశాల నుంచి వచ్చే పారిశ్రామికవేత్తలకు చార్మినార్ ల్యాండ్ మార్క్ గా మారింది చార్మినార్ తరువాత బిజినెస్ కు ల్యాండ్ మార్క్ హైటెక్ సిటీ నూతన పారిశ్రామిక విధానంలో మీరంతా భాగస్వాములు కావాలన్నారు ఇప్పటి వరకు మనవాళ్లు కేవలం కార్పొరేట్ కంపెనీలకు సర్వీస్ చేసే వైపు మాత్రమే ఉన్నారనీ

మన ప్రాంతానికి చెందిన వాళ్లు పెట్టుబడులు పెట్టి గ్లోబల్ గా ఎదగాలి

ఒకసారి మనం ప్రపంచాన్ని గమనిస్తే...మహిళల భాగస్వామ్యం ఉన్న దేశాలే ఆర్థికంగా బలపడ్డాయి

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు

తెలంగాణలో మహిళలకు 61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం

ఆర్టీసీ బస్సులకు, పెట్రోల్ బంకులకు, సోలార్ ప్లాంట్స్ కు మహిళలను యజమానులను చేశాం అని వివరించారు

సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు నా సూచన ఒక్కటే.. అని యువతతో పాటు మహిళలను ప్రోత్సహించండి

ప్రభుత్వం వైపు నుంచి కావాల్సిన సహకారం అందిస్తాం అని తెలిపారు

మంచి విధానాలను మా ప్రభుత్వం కొనసాగిస్తుంది

మీ పెట్టుబడులకు మా భరోసా ఉంటుంది.

తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ముందుకు వెళదాం అని పేర్కొన్నారు

# తెలంగాణ జౌళి రంగానికి అంతర్జాతీయ సాంకేతిక సహకారం.. యూకే సంస్థలతో రెండు కీలక ఒప్పందాలు

**మంత్రి తుమ్మల**

**యూకేలోని హడర్స్ ఫీల్డ్ విశ్వవిద్యాలయం, టెక్స్ టైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు**

**ప్రపంచస్థాయి సాంకేతికతతో తెలంగాణ జౌళి రంగానికి కొత్త దిశ**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

మంత్రి తుమ్మల

తెలంగాణ రాష్ట్రంలో చేనేత, జౌళి రంగాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానిస్తూ, టెక్నికల్ టెక్స్ టైల్స్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ప్రముఖ విద్యా, పరిశ్రమ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం రెండుకీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ఈ ఒప్పందాల ద్వారా తెలంగాణలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం, పరిశ్రమలకు అవసరమైన శిక్షణను అందించడం, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

హడర్స్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయంతో తొలి అవగాహన ఒప్పందం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హడర్స్‌ఫీల్డ్, తెలంగాణ ప్రభుత్వ చేనేత, జౌళి శాఖ మధ్య కుదిరిన తొలి అవగాహన ఒప్పందం ద్వారా రాష్ట్రంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో పరిశోధన, అభివృద్ధికి సహకారం అందించనున్నారు. ఉమ్మడి విద్యా కార్యక్రమాల నిర్వహణకు అవకాశాలను అన్వేషించడం, విజిటింగ్ అకడమిక్ సిబ్బంది నియామకం, అధ్యాపకులు, విద్యార్థుల పరస్పర మార్పిడిని ప్రోత్సహించడం వంటివి ఈ ఒప్పందం యొక్క ముఖ్యోద్దేశం అని మంత్రి పేర్కొన్నారు.

అలాగే, టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పురోగతికి అవసరమైన సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఈ భాగస్వామ్యం దోహదపడనుందని అన్నారు.

టెక్స్‌టైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో రెండో ఒప్పందం.

యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన టెక్స్‌టైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఙజశీఙు)తో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ పరిధిలోని చేనేత, జౌళి, హస్తకళల విభాగం రెండో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 2026 అక్టోబర్ 14న కుదిరిన ఈ ఒప్పందం ద్వారా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో వృత్తి విద్య, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నారని మంత్రి తెలిపారు.

ప్రత్యేకంగా 3ణ వీవింగ్, కాంపోజిట్ మెటీరియల్స్ వంటి ఆధునిక సాంకేతిక వస్త్రాల తయారీ, పరిశోధన, శిక్షణపై దృష్టి సారించనున్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం, అంతర్జాతీయ నైపుణ్య ప్రమాణాలకు అనుగుణంగా మానవ వనరులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం అన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాభివృద్ధి...

టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో ప్రపంచస్థాయి నైపుణ్య ప్రమాణాలను తెలంగాణలో అమలు చేసే అవకాశాలను పరిశీలించడంతో పాటు, పరిశ్రమలు, శిక్షణ సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించనున్నారు. తద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన నిపుణులను తయారు చేయడం, భారతదేశానికి అంతర్జాతీయంగా పోటీతత్వం కలిగిన టెక్స్‌టైల్ కార్మిక శక్తిని అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.

తెలంగాణలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, అంతర్జాతీయ విద్యా సంస్థలు, పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడతాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యాలను సమర్థంగా వినియోగించుకుని రాష్ట్రంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, జౌళిశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి ఘోష్, యార్క్ షైర్ మేయర్ యొక్క బిజినెస్ అడ్వైసర్ మీూఅఎఎ =అఎఅుతీఎ, ూూత్అఎష్ట్ర ఉ ూశీఅం (ఎబఎఎవతీంటఅవశ్రీఎ) కోఎ ఎండి ణుఖఙఅఎ ూూత్అఎష్ట్ర, టెక్నికల్ టెక్స్ టైల్స్ ప్రొఫెసర్ గోస్వామి, టెక్స్ టైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎండి అజీజ్ జౌళిశాఖ అధికారులు పాల్గొన్నారు.

---

# భారత జనాభా గణన 2027 -- రెండవ దశ: +ఎవీజ అధికారులకు జనాభా గణన శిక్షణ

**హైదరాబాద్, 14 అక్టోబర్ జన తెలంగాణ**

భారత జనాభా గణన 2027లో భాగంగా రెండవ దశ అయిన 'జనాభా గణన' గ్రాశీఙుబశ్రీఖ్ఞశీఅ ఙుఅబఎవతీఖ్ఞశీఅ - గ్రాఙు) ప్రక్రియలో భాగంగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) పరిధిలోని 1 నుండి 30 సర్కిళ్లు మరియు కంటోన్మెంట్ బోర్డుకు చెందిన 'ఛార్జ్ క్లర్కులు' (జష్ణుతీస్రవ జశ్రీవతీఎం) మరియు 'సాంకేతిక సహాయకుల' (ూవష్ఠఅఅఙుశ్రీ ూాంంఅఝుత్ం) కోసం శిక్షణా కార్యక్రమం 13 అక్టోబర్ 2026న ప్రారంభమైంది.

14 అక్టోబర్ 2026న, తెలంగాణ జనాభా గణన కార్యకలాపాల డైరెక్టర్ భారతి హోల్లికేరి (xూూ); +ఎవీజ కమిషనర్ ప్రధాన జనాభా గణన అధికారి గ్రాఙు) కర్ణన్ (xూూ); అదనపు కమిషనర్ అదనపు ప్రధాన జనాభా గణన అధికారి బి. సంతోష్ కుమార్ (xూూ); అలాగే +ఎవీజ అదనపు కమిషనర్ (ఎన్నికలు) శిక్షణ జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, శిక్షణా కార్యక్రమాలను సమీక్షించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో, జనాభా గణన 2027 యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి, అలాగే జనాభా గణనను విజయవంతంగా నిర్వహించడానికి పాటించాల్సిన విధానాల గురించి పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. గణన బ్లాకుల (ఙుఅబఎవతీఖ్ఞశీఅ దీశ్రీశీషఎం - ఙుదీం) ఏర్పాటు, సంక్షిప్త గృహ జాబితాల (ఖఎతీఅఎస్రవఎ ష్ట్రశీబంవ శ్రీఅర్ం) తయారీ, మరియు జనాభా గణన నిర్వహణ మరియు పర్యవేక్షణ వ్యవస్థ (జవీమీూ) పోర్టల్ పనితీరు




(అందులోని వివిధ సదుపాయాలు మరియు మాడ్యూల్స్‌తో సహా)పై సమగ్ర శిక్షణ అందించారు.

గణన సిబ్బంది (ఙుఅబఎవతీఖ్ఞశీతీం) మరియు పర్యవేక్షకులు (గ్రాబఙూవతీఙుఅంశీతీం) ఉపయోగించాల్సిన 'జనాభా గణన గ్రాఙు) మొబైల్ అప్లికేషన్' పనితీరుపై కూడా శిక్షణ ఇచ్చారు; ఇందులో జనాభా గణన సమయంలో 1 నుండి 40 ప్రశ్నలకు సమాధానాలను సేకరించడం నమోదు చేయడం వంటి విధానాలు ఉన్నాయి. ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా లిస్వయంగా జనాభా గణన వివరాలను నమోదు చేసుకునే సదుపాయం (గ్రావశ్రీట-ఙుఅబఎవతీఖ్ఞశీఅ)లి గురించి కూడా వివరంగా వివరించారు; ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకుని సమర్పించే విధానం ఇందులో భాగం.

అదనంగా, క్షేత్రస్థాయి జనాభా గణన సిబ్బందికి శిక్షణను విస్తరించడం (ఖ్ఞంఖ్ఞుఅఅఅస్ర్ శీట్ తీఖ్ఞఅఅఅఅస్ర్), ప్రచారం మరియు అవగాహన కార్యక్రమాలు, అలాగే జనాభా గణన సమర్థవంతమైన అమలుకు అవసరమైన ఇతర నిర్వహణ అంశాలను కూడా ఈ శిక్షణా సెషన్లలో చర్చించారు.

తెలంగాణ జనాభా గణన కార్యకలాపాల డైరెక్టరేట్‌కు చెందిన జాయింట్ డైరెక్టర్ జాతీయ శిక్షకుడు (చీఖ్ఞశీఅఝుశ్రీ ుతీఖ్ఞఅవతీ) వి. శ్రీకాంత్, గణాంక అధికారి (ూఖ్ఞఅర్ఞఅఝుశ్రీ ుాటటఅఝవతీ) శివ రాజు ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. పాల్గొన్నవారిని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ జనగణన కార్యకలాపాల డైరెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రధాన జనగణన అధికారి, జనగణన 2027 ఒక ముఖ్యమైన జాతీయ కార్యక్రమమని నొక్కిచెప్పారు. అధికారులందరూ తమ బాధ్యతలను అత్యంత తీవ్రతతో, కచ్చితత్వంతో మరియు నిబద్ధతతో నిర్వర్తించాలని వారు కోరారు. ఉన్నత ప్రమాణాల డేటా నాణ్యతను పాటిస్తూ, నిర్దేశించిన కాలవ్యవధిలోగా అన్ని సన్నాహక క్షేత్రస్థాయి కార్యకలాపాలను పూర్తి చేయవలసిన అవసరాన్ని వారు నొక్కిచెప్పారు.

నిర్దేశించిన జనగణన విధానాల ప్రకారం అవసరమైన ప్రతి కుటుంబం, గృహం, జనగణన గృహం భవనాన్ని కవర్ చేస్తూ, ఎటువంటి లోపం లేదా పునరావృతం లేకుండా, జనాభా గణనను సమగ్రంగా కచ్చితంగా నిర్వహించేలా చూడాలని వారు పాల్గొన్నవారికి సూచించారు

# మన్ననూర్‌లో 220/30 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో సుమారుగా 53.78 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/30 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్,



అచ్చంపేట శాసనసభ్యుడు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ నరసింహ, గ్రామ సర్పంచ్ మంజుల, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 30న ఇంద్రవెల్లిలో పాంచజన్య సంకల్ప సభ

**పోస్టర్ రిలీజ్ చేసిన తెలంగాణ రక్షణ సేన నాయకులు**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో ఈనెల 30న పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నారు సభ పోస్టర్ ను బుధవారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఆవిష్కరించారు పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత గారి ఆధ్వర్యంలో ఇప్పటికే నిజామాబాద్, కోస్గి (కొడంగల్)లో పాంచజన్య సంకల్ప సభలు నిర్వహించారురెండు సభలు సక్సెస్ కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభను ఆదివాసీల ఆత్మగౌరవ పోరు పతాక ఇంద్రవెల్లి స్తూపం సాక్షిగా నిర్వహిస్తున్నారుఈ ఏడాది ఏప్రిల్ 25న తెలంగాణ రక్షణ సేన పార్టీని ప్రకటించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత గారు అప్పటి నుంచి నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారుప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేపట్టారు.. అదే సమయంలో పార్టీ ప్రధాన ఎజెండా అయిన పాంచజన్యం ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారుఈక్రమంలోనే ఈనెల 30న ఇంద్రవెల్లిలో పాంచజన్య సంకల్ప సభ ఏర్పాటు చేశారుఈ సభ నిర్వహణకు మాజీ మంత్రి బోడ జనార్దన్, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, పార్టీ నాయకుడు కావేటి మనోహర్ ను ఇన్ ఛార్జీలుగా నియమించారు.. పలువురు పార్టీ సీనియర్ నాయకులకు సభ బాధ్యతలు అప్పగించారు

# బండ్లగూడ, కిస్మత్‌పూర్ డివిజన్లలో రూ. 606 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**సైబరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ (డివిజన్ 121), కిస్మత్‌పూర్ డివిజన్ వివిధ ప్రాంతాలలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులకు గౌరవ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ బుధవారం రోజు శంకుస్థాపన చేశారు.

స్థానిక ప్రజల మౌలిక వసతులు మరియు రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం సుమారు రూ. 606 లక్షల(6.06 కోట్లు) అంచనా వ్యయంతో ఈ పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా దర్గా ఖాలిజ్ ఖాన్, ఎల్.వి. ప్రసాద్ హాస్పిటల్ ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ, ఓమ్ నగర్, ఆనంద్ నగర్, బండ్లగూడ వార్డ్ ఆఫీస్ రోడ్, ప్రశాంత్ నగర్ కాలనీ మరియు రాఘవేంద్ర కాలనీ (కిస్మత్‌పూర్) లలో సీసీ (ఙజ) రోడ్లు మరియు యుజిడి (ఖ+ణ) డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తొమ్మిది జిల్లాల్లో భూములు,హోటల్స్ అన్నీ బయట పెట్టారు

**చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి లోక్ సభ సభ్యులు**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

బిఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారనీ గుర్తు చేశారు

తొమ్మిది జిల్లాల్లో భూములు,హోటల్స్ అన్నీ బయట పెట్టారు

మా వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోంది

బిఆర్ఎస్ హయాంలో 8 లక్షల కోట్ల అప్పులు చేశారు

స్పైరో పేరుతో విరవిహారం చేసిన వ్యక్తి కుక్కలాగా మొరుగుతున్నారనీ

ఒక వ్యక్తి నా ఫ్లెక్సీ కట్టినట్లు అతన్ని నేను రాహుల్ గాంధీని కలిసినట్లు ఏ.ఐ ఫోటో క్రియేట్ చేశారు

ఏనుగు ఎక్కి ప్రగతి భవన్ కు వెళ్తా అని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫామ్ హౌస్ లో బండీ అయ్యారు

చామల కిరణ్ కుమార్ రెడ్డి పేరు మీద అసైన్డ్ భూములు వున్నా,22ఏ జాబితాలో వున్నా,ఇల్లీగల్ భూములు వున్నా అక్కడికి మీరు వెళ్ళండి.అక్కడే అధికారులను పిలిచి రాసి ఇచ్చేస్తాలిఅని పేర్కొన్నారు

తెలంగాణ సమాజానికి నన్ను విలన్ గా చూపించాలని మాజీ ఐపీఎస్ ఆఫీసర్ మాట్లాడారు

అమెరికాలో 6 ఏళ్ళు ఉండి ఫైవ్ స్టార్ హోటల్ కట్టుకున్నా అని కేటీఆర్ చెప్పారు

ఇంత తెలివి ఉన్న కేటీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని పాలిస్తే 8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది

బిఆర్ఎస్ ఆర్టిస్టుల డ్రామాలు బంద్ చేయాలన్నారు

# 50 మద్యం బాటిళ్ల పట్టివేత..



**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

డీటిఎఫ్ హైదరాబాద్, శంషాబాద్, రాజేంద్రనగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలిసి బెంగూళూరు హైవేపై వాహనాలు తనిఖీలు చేపట్టారు.

వాహనాల తనిఖీల్లో 50 నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో మద్యం బాటిళ్లను అప్పగించినట్లు హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ డి.శ్రీనివాస్ తెలిపారు.

# 1.20 కేజీల గంజాయి పట్టివేత..

**రూ.6150 నగదు స్వాధీనం.**



**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

ధూళిపేట్ బలరామ్‌గల్లీలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు సీఐలు ప్రవీణ్ కుమార్, విప్లవరెడ్డి, వెంకన్న సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించి గంజాయి అమ్మకాలు జరుపుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు.

ఇద్దరు నిందితుల వద్ద నుంచి 1.20 కేజీల గంజాయి, రూ. 6150 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అభిషేక్ సింగ్, వర్షి అనే మహిళలను అరెస్టు చేశారు.

గంజాయిని పట్టుకున్న టీమ్‌లో సీఐలతోపాటు కృష్ణ ప్రసాద్, జనార్థన్, రిజ్వాన్‌లు ఉన్నారు.

నిందితులను గంజాయితో పాటు అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరిశారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 15, 2026

# మహిళలు ఆశించే స్థాయి నుంచి .. పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి: మంత్రి సీతక్క

**మహిళా సంఘాలకు రూ.75 వేల కోట్ల బ్యాంకు రుణాలు.. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**బ్యాంకర్లకు సన్మానం.. ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**హైదరాబాద్, అక్టోబర్ 14:జన తెలంగాణ**

గ్రామీణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మహిళలు చేయి చాచి అడిగే స్థాయి నుంచి, ఆశించే స్థాయి నుంచి పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా స్వయం సహాయక సంఘాలపై నమ్మకంతో పెద్ద ఎత్తున రుణాలు అందిస్తున్న బ్యాంకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి సంపాదించిన సొమ్ములో ఉండే తృప్తి, యాచించి పొందే సొమ్ములో ఉండదని, మహిళలు సంపాదించే ప్రతి రూపాయి వారి శ్రమకు, కష్టానికి ప్రతిఫలమని పేర్కొన్నారు.

బుధవారం హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న లిసరస్ ఫెయిర్--2026లో మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన బ్యాంకర్ల సన్మాన కార్యక్రమంలోలి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్యాంకర్లను సన్మానించారు. అనంతరం సరస్ మేళా ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలతో కలిసి పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించి, తమ అవసరాలను తామే తీర్చుకునేలా చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు రూ.75 వేల కోట్ల రుణాలు అందించామని వెల్లడించారు. గతంలో రూ.5 లక్షలుగా ఉన్న రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు. మహిళల పొదుపును ఆర్థిక బలంగా మార్చి, ప్రతి మహిళను విజయవంతమైన వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని కొందరు ఎగతాళి చేస్తున్నారని, అలాంటి విమర్శలను పట్టించుకోకుండా మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సీతక్క పిలుపునిచ్చారు. విమానాలు నడపగలిగిన మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కావాల్సిన అవసరం లేదని, వ్యాపారాలు, పరిశ్రమలు సహా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.

వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు తీసుకుని తిరిగి చెల్లించకుండా వెళ్లిపోయిన వారు ఉన్నారని, కానీ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు మాత్రం తమ బాధ్యతను గుర్తించి రుణాలను తిరిగి చెల్లిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మహిళల నిజాయితీ, క్రమశిక్షణ, ఆర్థిక బాధ్యతకు ఇది నిదర్శనమన్నారు. కుటుంబ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే ఇల్లు సంతోషంగా ఉంటుందని తెలిపారు. కష్టపడి వ్యాపారాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలకు అభినందనలు తెలిపారు.

గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధికి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పిస్తున్న సరస్ మేళా వంటి కార్యక్రమాలు మహిళా పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. హైదరాబాద్ ప్రజలు సరస్ మేళాను సందర్శించి, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా వారి వ్యాపారాలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

సరస్ మేళా ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు

బ్యాంకర్ల సన్మాన కార్యక్రమం అనంతరం హెచ్‌ఎండీఏ గ్రౌండ్‌లోని సరస్ మేళా ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌తో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆడిపాడారు. మహిళల ఆటపాటలతో సరస్ మేళా ప్రాంగణం సందడిగా మారింది.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాటలు పాడుతూ వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలంతా ఐక్యంగా, ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

గాంధీభవన్, పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లోనూ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఎర్రమంజిల్‌లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయ ప్రాంగణంలో మహిళా ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఉద్యోగ బాధ్యతల మధ్య పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్న మహిళా ఉద్యోగులతో మమేకమై, వారితో కలిసి పాటలు పాడారు.

ఖైరతాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ మంత్రి పాల్గొన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్‌తో కలిసి మహిళా సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉద్యోగులు మంత్రి సీతక్కకు ఆత్మీయంగా బొట్టు పెట్టి, బట్టలు పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

గాంధీభవన్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి సీతక్కతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు పారిజాత రెడ్డి, సీనియర్ నాయకులు సంధ్యారెడ్డి, ఇందిరా శోభన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.

రాష్ట్ర సచివాలయంలో సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లోనూ మంత్రి సీతక్క పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. టీజీవో సంఘం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లోనూ పాల్గొని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ– మంత్రి సీతక్క

బతుకమ్మ తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆస్తులు, పదవులు వస్తూ పోతూ ఉంటాయని, కానీ సంస్కృతి, సంప్రదాయాలు కోల్పోతే వాటిని తిరిగి పొందడం కష్టమని పేర్కొన్నారు.

ప్రకృతిని, పూలను, చెరువులను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానానికి ప్రతిబింబమని చెప్పారు. పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డ ఆత్మీయతను పంచుకునే సందర్భంగానూ ఈ పండుగకు ప్రత్యేకత ఉందన్నారు. దేశవిదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ మహిళలు సైతం బతుకమ్మను ఘనంగా జరుపుకోవడం మన సంస్కృతికి ఉన్న విశిష్టతను తెలియజేస్తోందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బతుకమ్మ వేడుకల ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించడంతో పాటు, వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని చెప్పారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే మహిళలు ఆర్థికంగా ఎదిగి, కుటుంబాలకు అండగా నిలిచి, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# ఇండో--జపాన్ స్నేహబంధానికి కళలు వారధిగా నిలవాలి

**వెంకట్ గడ్డం, హిరోకో తకయామా కళాకృతులు అద్భుతం**

**స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఇండో--జపాన్ కళా ప్రదర్శనను సందర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్, అక్టోబర్ 14:జన తెలంగాణ**

కళలు, సంస్కృతి రెండు దేశాల ప్రజల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. హైదరాబాద్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ కళాకారుడు వెంకట్ గడ్డం, జపాన్‌కు చెందిన ప్రముఖ కళాకారిణి హిరోకో తకయామా సాన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కళా ప్రదర్శనను బుధవారం మంత్రి సందర్శించారు. అక్కడ ప్రదర్శించిన పెయింటింగ్స్, వస్త్రాలపై రూపొందించిన కళాకృతులు, ఇతర కళారూపాలను ఆసక్తిగా వీక్షించి, కళాకారులను అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. వెంకట్ గడ్డం, హిరోకో తకయామా సంయుక్తంగా ఇండో--జపాన్ స్నేహబంధాన్ని కళల ద్వారా చాటిచెప్పడం అభినందనీయమన్నారు. భారతీయ, జపనీస్ కళలు, సంస్కృతులను ఒకే వేదికపై పరిచయం చేస్తూ రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల జపాన్‌లోని హిరోషిమా, మియోషి నగరాల్లోనూ ఇలాంటి కళా ప్రదర్శనలు నిర్వహించి ఇండో--జపనీస్ కళా సంస్కృతిని ప్రోత్సహించడం



సంతోషకరమన్నారు.

వెంకట్ గడ్డం చిన్నప్పటి నుంచే కళలపై అసాధారణ ప్రతిభ కనబరిచారని మంత్రి కొనియాడారు. కేవలం ఆరేళ్ల వయసులోనే గిన్నిస్ బుక్‌లో రికార్డులు నమోదు చేయడం ఆయన ప్రతిభకు నిదర్శనమన్నారు. పదేళ్ల వయసులోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సమక్షంలో కళాభవన్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం విశేషమన్నారు.

వెంకట్ తన చిత్రాల్లో సంతోషం, బాధ సహా విభిన్న భావోద్వేగాలను అద్భుతంగా ప్రతిబింబిస్తున్నారని, ప్రజల మనసులను ఆకట్టుకునేలా కళాకృతులను రూపొందిస్తున్నారని మంత్రి ప్రశంసించారు. మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఐదేళ్ల కళా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఆయన సృజనాత్మక ప్రయాణానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.

జపాన్‌కు చెందిన కళాకారిణి హిరోకో తకయామా భారతీయ కళాకారులతో కలిసి కళా ప్రదర్శనలో భాగస్వామి కావడం ఇరు దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. బుద్ధుడి ఆలోచనలు, స్ఫూర్తితో రూపొందించిన కళాకృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. కళలకు భాష, దేశాల సరిహద్దులు అడ్డుకావని, భావోద్వేగాలు, సృజనాత్మకత ద్వారా ప్రజలను అనుసంధానించవచ్చని అన్నారు.

ఈ ప్రదర్శనలో పెయింటింగ్స్, వస్త్రాలపై రూపొందించిన కళాకృతులు, కవితలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. కళాభిమానులు ఈ ప్రదర్శనను సందర్శించి కళాకారుల సృజనాత్మకతను ఆస్వాదించాలని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా కళాకారులు వెంకట్ గడ్డం, హిరోకో తకయామాతో మంత్రి ముచ్చటించి, వారి సృజనాత్మక ఆలోచనలు, ఇండో--జపాన్ కళా సంబంధాలపై చర్చించారు. కళలు, సంస్కృతి ద్వారా అంతర్జాతీయ స్నేహబంధాలను పెంపొందించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు.

# తొమ్మిది జిల్లాల్లో భూములు,హోటల్స్ అన్నీ బయట పెట్టారు

**చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి లోక్ సభ సభ్యులు**

**హైదరాబాద్ అక్టోబర్ 14 జన తెలంగాణ**

బిఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారనీ గుర్తు చేశారు
తొమ్మిది జిల్లాల్లో భూములు,హోటల్స్ అన్నీ బయట పెట్టారు
మా వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోంది
బిఆర్ఎస్ హయాంలో 8 లక్షల కోట్ల అప్పులు చేశారు
స్పైరో పేరుతో విరవిహారం చేసిన వ్యక్తి కుక్కలాగా మొరుగుతున్నారనీ
ఒక వ్యక్తి నా ఫ్లెక్సీ కట్టినట్లు అతన్ని నేను రాహుల్ గాంధీని కలిసినట్లు ఏ.ఐ ఫోటో క్రియేట్ చేశారు
ఏనుగు ఎక్కి ప్రగతి భవన్ కు వెళ్తా అని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫామ్ హౌస్ లో బండీ అయ్యారు
చామల కిరణ్ కుమార్ రెడ్డి పేరు మీద అసైన్డ్ భూములు వున్నా;22ఏ జాబితాలో వున్నా,ఇల్లీగల్ భూములు వున్నా అక్కడికి మీరు వెళ్ళండి.అక్కడే అధికారులను పిలిచి రాసి ఇచ్చేస్తాలిఅని పేర్కొన్నారు
తెలంగాణ సమాజానికి నన్ను విలన్ గా చూపించాలని మాజీ ఐపీఎస్ ఆఫీసర్ మాట్లాడారు
అమెరికాలో 6 ఏళ్ళు ఉండి ఫైవ్ స్టార్ హోటల్ కట్టుకున్నా అని కేటీఆర్ చెప్పారు
ఇంత తెలివి ఉన్న కేటీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని పాలిస్తే 8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది
బిఆర్ఎస్ ఆర్టిస్టుల డ్రామాలు బంద్ చేయాలన్నారు

# లోయర్ ట్యాంక్‌బండ్‌లో భగీరథ కమ్యూనిటీ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క

**ఖాకీ యూనిఫాంలో బతుకమ్మ పాటలకు స్టెప్పులేసిన మహిళా పోలీసులు**

**విధి నిర్వహణలో ఉంటూనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వేడుకలో భాగస్వామ్యం**

**మహిళా పోలీసుల ఉత్సాహం.. బతుకమ్మ సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణ**

**హైదరాబాద్: అక్టోబర్ 14 జన తెలంగాణ**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఉత్సాహంగా సాగాయి. భగీరథ కమ్యూనిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర మంత్రి సీతక్క బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ వేడుకల్లో మహిళా పోలీసులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విధి నిర్వహణలో భాగంగా ఖాకీ యూనిఫాంలో ఉన్న మహిళా పోలీసులు మంత్రి సీతక్కతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా స్టెప్పులేస్తూ సంబరాల్లో సందడి చేశారు. విధి నిర్వహణలో ఉంటూనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమకున్న మమకారాన్ని చాటుకున్నారు.

ఖాకీ యూనిఫాంలో మహిళా పోలీసులు బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ వేడుకల్లో పాల్గొన్న దృశ్యాలు అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ మహిళలు పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడంలో మహిళా పోలీసులు భాగస్వాములు కావడం ఈ వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

మంత్రి సీతక్క మహిళలతో కలిసి బతుకమ్మ ఆడటంతో లోయర్ ట్యాంక్‌బండ్‌లో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది. పాటలు, ఆటలు, పూల పరిమళాల మధ్య బతుకమ్మ సంబరాలు ఆహ్లాదకరంగా సాగాయి.

# లలిత కళాతోరణంలో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు -- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, సుమారు 70 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు

**హైదరాబాద్, అక్టోబర్ 14, జన తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా, అక్టోబర్ 14, 2026న హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న లలిత కళాతోరణంలో 'అట్ల బతుకమ్మ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనగా, సుమారు 70 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు హాజరై పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు.

రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ బతుకమ్మ పాటలు, పండుగ సందడి మధ్య లలిత కళాతోరణం ప్రాంగణం కళకళలాడింది. మహిళలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మకు ఉన్న విశిష్ట స్థానాన్ని, ఐక్యతను, సాంస్కృతిక గర్వాన్ని చాటిచెప్పారు. తెలంగాణ ప్రజలు అత్యంత ఆదరించే పండుగల్లో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకత ఈ వేడుకల్లో ప్రతిబింబించింది.

అట్ల బతుకమ్మ సందర్భంగా సంప్రదాయ వంటకాలైన అట్లకు ఉన్న ప్రాధాన్యతను చాటిచెబుతూ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ సాంస్కృతిక మూలాలను స్మరించుకుంటూ, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించాలనే సందేశాన్ని చాటిచెప్పారు.

ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారు బతుకమ్మ వేడుకల వైభవం, సంప్రదాయ ఆచారాలు, సాంస్కృతిక విశిష్టతలను తమ డిజిటల్ వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసేందుకు కృషి చేశారు. తద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరింత విస్తృత ప్రజానీకానికి పరిచయం చేసే అవకాశం కలిగింది.

తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ సంప్రదాయ పండుగలను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తూ, ఆధునిక డిజిటల్ ప్రచార మాధ్యమాల ద్వారా రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తోంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణ పండుగలు, జానపద సంప్రదాయాలు, సాంస్కృతిక విశేషాలకు మరింత గుర్తింపు కల్పించడంతో పాటు, రాష్ట్రంలో సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం శాఖ ప్రధాన లక్ష్యంగా ఉంది.

లలిత కళాతోరణంలో నిర్వహించిన అట్ల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సజీవ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచాయి. మహిళల ఉత్సాహభరిత భాగస్వామ్యం, సంప్రదాయాల పరిరక్షణ, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కలగలిపి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని మరోసారి చాటిచెప్పాయి.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై షాద్‌నగర్‌లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి: నాయకుల పిలుపు**

**ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారానికి కార్యాచరణ**

షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై మంగళవారం ఒక ముఖ్యమైన సన్నాహక సమావేశం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్



ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో... పట్టణ పరిధిలో ఓటరు నమోదును వేగవంతం చేయడం మరియు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడంపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రఘు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరు జాబితాలో చేర్చేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా పట్టణ ప్రజల్లో యువతలో ప్రత్యేక అవగాహన కల్పించాలని నిర్ణయించారు.

ప్రతి వార్డు ఇంచార్జ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు తమ పరిధిలో అర్హులను గుర్తించి, దరఖాస్తు ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం హేయమైన

### దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
### బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ అరేళ్ళ యాదయ్య



మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ అరేళ్ళ యాదయ్య తీవ్రంగా ఖండించారు.
ఈ ఘటనకు పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న పోరాట యోధురాలని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయురాలి విగ్రహాన్ని ధ్వంసం చేయడం యావత్ తెలంగాణ సమాజాన్ని బాధించే విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలు కేవలం ప్రతిమలు మాత్రమే కావని, అవి వారి త్యాగాలకు, పోరాటాలకు, సమాజానికి అందించిన స్ఫూర్తికి ప్రతీకలని అన్నారు. విగ్రహాలను ధ్వంసం చేసినంత మాత్రాన వారి చరిత్రను, ప్రజల హృదయాల్లో ఉన్న గౌరవాన్ని చెరిపివేయలేరని స్పష్టం చేశారు.
బడుగు, బలహీన వర్గాల మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసానికి బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అరేళ్ళ యాదయ్య డిమాండ్ చేశారు

# గ్రామీణ స్థాయిలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా యువత ముందుకు సాగాలి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



షాద్ నగర్: గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ. సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు.
బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్‌తో కలిసి. కొండారెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కానం ప్రేమ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను కేటీఆర్‌కు వారు పూసగుచ్చినట్లు వివరించారు.
గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సంక్షేమం కోసం ప్రేమ్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషిని కేటీఆర్ అభినందించారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, యువత సమాజ సేవా దృక్పథంతో ముందుకు సాగితేనే గ్రామాలు అన్ని రంగాల్లోనూ వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా కేటీఆర్‌ను కలవడం, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయనతో పంచుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. కేటీఆర్ అందించిన ప్రోత్సాహం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

# నారాయణపేట బాలల సంరక్షణ గృహంలో బాలికా దినోత్సవం

### బాలికల హక్కులు, రక్షణపై అవగాహన కల్పించిన సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్
### వసతి గృహ విద్యార్థులతో బతుకమ్మ ఆడిన జడ్జ్ విశీద్యా నాయక్
### బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి -- జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్





నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాలల సంరక్షణ గృహంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై బాలికలకు హక్కులు, రక్షణ, భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాలను వివరిస్తూ, అనుచిత స్పర్శను గుర్తించడం, అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అప్రమత్తంగా ఉండటం, నమ్మకమైన పెద్దలకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయడం వంటి విషయాలను వివరించారు. బాలికలు తమ భద్రత పట్ల అవగాహనతో ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సహాయం కోరాలని సూచించారు.
బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి
ప్రతి బాలికకు నాణ్యమైన విద్య అందించాలని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్జి వింధ్య నాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్ లు పిలుపునిచ్చారు. బాలికలపై వివక్ష, వేధింపులు,హింసను సహించకుండా అడ్డుకోవాలని సూచించారు.బాలికల ఆరోగ్యం, పోషణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ,వారు తమ లక్ష్యాలను సాధించేలా కుటుంబ సభ్యులు, సమాజం, సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని పేర్కొన్నారు.బాలికలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించినప్పుడే వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు.అనంతరం వసతి గృహ బాల బాలికల తో జడ్జ్, అధికారులు బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సలహాదారు లక్ష్మీపతి గౌడ్, బాలల సంరక్షణ గృహ సమన్వయకర్త శివలీల, మద్దూరు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి, క్షేత్రస్థాయి స్పందన అధికారి సాయి,జిల్లా మహిళా సాధికారత కేంద్ర సమన్వయకర్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగూడ క్యాథలిక్ స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలి



మెట్టుగూడలోని సెయింట్ ఆంథోనీస్ ష్రైన్ పరిధిలో ఉన్న అలుగడ్డబావి క్యాథలిక్ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సెయింట్ ఆంథోనీస్ ష్రైన్ రెక్టార్, పారిష్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ సెల్వకుమార్ అలోయిసియస్ విజ్ఞప్తి చేశారు.
ఈ మేరకు మెట్టుగూడ ఇన్‌చార్జ్, కాంగ్రెస్ నాయకుడు ఆడమ్ సంతోష్ కుమార్ సూచనల మేరకు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్‌కు సెయింట్ ఆంథోనీస్ ష్రైన్ ప్రతినిధులు పీటర్, జైరాజ్, ప్రీతివిరాజ్ వినతిపత్రం అందజేశారు.
ప్రతి సంవత్సరం నవంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించే ఆల్ సెయింట్స్ డే, ఆల్ సోల్స్ డే సందర్భంగా వేలాది మంది భక్తులు అలుగడ్డబావి క్యాథలిక్ స్మశాన వాటికను సందర్శిస్తారని ఫాదర్ తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్మశాన వాటికలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.
చేపట్టాల్సిన ప్రధాన పనులు:
స్మశాన వాటిక కాంపౌండ్ గోడలకు, ప్రపంచ యుద్ధం మరియు బ్రిటిష్ కాలం నాటి సమాధులకు సున్నం వేయడం.
నవంబర్ 1, 2 తేదీల్లో ప్రత్యేక లైటింగ్ సౌకర్యాలు కల్పించడం.
స్మశాన వాటికలోని రహదారులను బాగుచేసి, శిథిలాలను తొలగించడం.
అంతర్గత రహదారులను శుభ్రం చేయడం.
అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాల స్తంభాలను ఏర్పాటు చేయడం.వార్డులో ఆడమ్ సంతోష్ కుమార్ చేపడుతున్న అభివృద్ధి పనులను ఫాదర్ సెల్వకుమార్ అలోయిసియస్ అభినందించారు. క్యాథలిక్ స్మశాన వాటిక నిర్వహణ, అభివృద్ధికి సంబంధిత నాయకులు చొరవ తీసుకొని తమ మద్దతు, సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫారం-18 పంపిణీ ప్రారంభం



మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి కొత్త ఓటరు జాబితా తయారీ ప్రక్రియ నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల నమోదు కోసం ఫారం-18 పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.
ఓటరు నమోదుకు అర్హతలు:
చేసి01-11-2026 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయి ఉండాలి.
సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసిగా ఉండాలి.
గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:
డిగ్రీ సర్టిఫికెట్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్.
ఆధార్ కార్డు జిరాక్స్.
ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్.
పాస్‌పోర్ట్ సైజు ఫోటో.
దరఖాస్తుకు చివరి తేదీ: నవంబర్ 6, 2026.
అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో ఎవశీవశ్రీఅ-స్ట్రుఅఖ.అఅఎ.అఅ వెబ్‌సైట్ ద్వారా లేదా ఆఫ్‌లైన్‌లో సంబంధిత ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ ), సహాయ ఎన్నికల నమోదు అధికారి ( ఏఈఆర్ఓ ) కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫారం-18 అవసరమైన వారు తమను సంప్రదించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రూత్ క్లారి, సంతోషి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# ధమ్మదీక్ష దినోత్సవం: డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు



మెదక్ జిల్లా, చేగుంట మండలం, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన చారిత్రాత్మక ధమ్మదీక్ష దినోత్సవం (1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లోని దీక్షాభూమిలో బౌద్ధం స్వీకరించిన రోజు) సందర్భంగా బుధవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు; ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పి. విష్ణు కుమార్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాత, దేశ తొలి న్యాయశాఖ మంత్రి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాల ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం అహర్నిశలు పోరాడారని కొనియాడారు; మనువాదులు కులం పేరిట ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటన్నింటినీ అధిగమించి, దేశ ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఫలాలు అందించిన మహోన్నత మానవతావాది అంబేద్కర్ అని, ఆయన దేశానికి చేసిన సేవలను ప్రపంచ దేశాలు సైతం కొనియాడటం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎర్ర యాదగిరి, స్టాలిన్ నర్సింలు, బక్క బాబు, బాలేష్, అక్బర్, నరేష్, రాజు, జీవన్, గణేష్, అంజి, నవీన్, ప్రవీణ్, విపుల్, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

### ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మున్సిపాల్ 16వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. 16వ వార్డుకు చెందిన దోమ వరలక్ష్మి శ్రీనివాస్ దంపతుల నూతన ఇంటి గృహప్రవేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు బాదం అఖిల్, శ్రీనివాస్, ఆరిఫ్ పటేల్, చంద్రయ్య, ఎజాజ్, యూసుఫ్,కో ఆప్షన్ సభ్యులు ఆనం ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్న నరసింహులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌరియా నాయక్, మాజీ కౌన్సిలర్ మల్లేష్,సర్వర్, ప్రభాకర్ రెడ్డి, కుడుముల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దోమ శ్రీనివాస్, రాజశేఖర్, వంశీ, శ్రీకాంత్, ప్రకాష్, చింటూ, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ.. పేదల సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుస్తోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు.రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు.

# రైల్ నిలయంలో వైభవంగా దుర్గామాత పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



ఈడీబీ డివిజన్ పరిధిలోని రైల్ నిలయంలో దుర్గామాత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చి. శంకరరావు, డివిజనల్ అధ్యక్షుడు ఎన్. సమ్మయ్య, జోనల్ కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, పరిపాలనా శాఖ కార్యదర్శి శ్రీనివాస్, సహాయ డివిజనల్ కార్యదర్శి టి. కృష్ణయ్య, శాఖ కార్యవర్గ సభ్యుడు ఎం. రవి కుమార్ పాల్గొన్నారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. యూనియన్ నాయకులు, కార్యవర్గ సభ్యుల పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది.

# పండుగల సాయన్న విగ్రహావిష్కరణ

### హనుమంతు ముదిరాజ్

నవపేట్ మండల హెడ్ క్వార్టర్ యందు పండుగల సాయన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం పాల్గొన్న బీసీ నాయకులు అడ్వకేట్ ఆనంద్ గౌడ్, అడ్వకేట్ బాలముకుందం, హనుమంతు ముదిరాజ్, డాక్టర్ జగన్మోహన్, పరిగి నియోజకవర్గం ముదిరాజ్ అధ్యక్షులు రామస్వామి, ముకుంద నాగేష్, ప్రకాష్, రమేష్, శ్రీశైలం, మాసయ్య, పండుగల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 15, 2026

# "రణబాలి" తెలుగు చిత్ర పరిశ్రమ గర్వపడే సినిమా అవుతుంది - ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో విజయ్ దేవరకొండ

**జన తెలంగాణ సినిమా**

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ నెల 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




యాక్టర్ మైమ్ మధు మాట్లాడుతూ - ఈ చిత్రంలో ప్రతాపుడు అనే పాత్రలో నటించాను. ఇది చాలా కీలకమైన పాత్ర. జుట్టు గడ్డం పెంచుకుని మీరు గుర్తుపట్టలేనంత కొత్త లుక్ లో నా క్యారెక్టర్ ఉంటుంది. దర్శకుడు రాహుల్ ఈ సినిమాను ఎంతో డీటెయిలింగ్ గా రూపొందించారు. మీరు మా సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్టర్ వినోద్ సాగర్ మాట్లాడుతూ - ఈ సినిమా కోసం మేమంతా ఏడాదిన్నరగా కష్టపడుతున్నాం. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ రాహుల్ గారికి, మైత్రీ ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. అన్నారు.

యాక్టర్ కంచెరపాలెం కిషోర్ మాట్లాడుతూ - సినిమాలను మనం వినోదం కోసం చూస్తాం. కానీ రణబాలి సినిమా ఒక పర్పస్ కోసం చేసిన సినిమా. మరుగున పడిన చరిత్రను మనకు తెలియజేసే ప్రయత్నంగా రూపొందిన సినిమా. లక్షల మంది ఆకలి కేకల నుంచి పుట్టిన కథ ఇది. ఈ సినిమాను ప్రేక్షకులంతా పెద్ద సక్సెస్ చేయాలని కోరుతున్నా. అన్నారు.

యాక్టర్ వ్లాదిమిర్ మాట్లాడుతూ - రణబాలి సినిమాలో నటించడం బ్యూటిఫుల్ ఎక్సిపీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమాలో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ రాహుల్, మైత్రీ ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. అన్నారు.

లిరిసిస్ట్ సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి మాట్లాడుతూ - రణబాలి చిత్రంలో నేను రాసిన ఏందయ్యా సామీ పాట ఇంత ఆదరణ పొందడం సంతోషంగా ఉంది. ఈ పాట రచయితగా నేను గర్వపడేలా చేసింది. ఈ పాటలో రణబాలి, జయమ్మ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. మరుగున పడిన చరిత్రను మనకు తెలియజేసేలా దర్శకుడు రాహుల్ సంకృత్యన్ ఎంతో శ్రమించి ఈ సినిమా రూపొందించాడు. ఆయనకు మంచి విజయం దక్కాలి. సినిమా మేకింగ్ లో ఎక్కడా రాజీ పడని మైత్రీ సంస్థకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

లిరిసిస్ట్ డాక్టర్ చక్రవర్తుల మాట్లాడుతూ - ఈ చిత్రంలో పాలెగాళ్లు అనే పాటను రాశాను. ఈ పాట నేను రాయగలను అని నమ్మి అవకాశం కల్పించిన మా డైరెక్టర్ రాహుల్ గారికి థ్యాంక్స్. అన్నారు.

లిరిసిస్ట్ కేశవాదిత్య మాట్లాడుతూ - ఈ చిత్రంలో కోబలి అనే పాట రాశాను. ఈ పాటకు ఇంత బాగా ఆదరణ దక్కుతుందంటే కారణం రణబాలి కథలోని బలమే. ఇలాంటి గొప్ప చిత్రంలో నా తొలి పాట రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. అన్నారు.

ప్రొడక్షన్ డిజైనర్ శివంరావు నాగసాని మాట్లాడుతూ - మా ఆర్ట్ వర్క్ కు లైఫ్ ఇచ్చేంత బాగా సినిమాను రూపొందించారు మా డైరెక్టర్ రాహుల్. విజయ్, రశ్మిక బ్యూటిఫుల్ గా పర్ ఫార్మ్ చేశారు. ఇలాంటి ఒక హ్యూజ్ మూవీకి వర్క్ చేసే అవకాశం కల్పించిన మా మైత్రీ సంస్థకు థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

డీవోపీ జిష్ణు భట్టాజిష్ణు భట్టాచర్జీ మాట్లాడుతూ - రణబాలి ఒక లైఫ్ టైమ్ మూవీ. ఇలాంటి అవకాశం అరుదుగా వస్తుంటుంది. రాహుల్ ఈ కథ గురించి చెప్పినప్పుడు విజువలైజ్ చేసుకునేందుకు కొంత టైమ్ తీసుకున్నాను. ఆ తర్వాత అంతా బ్యూటిఫుల్ గా జరిగింది. ఈ సినిమాను గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేసిన రవి గారికి, నవీన్ గారికి థ్యాంక్స్. అన్నారు.

కొరియోగ్రాఫర్ విజయ్ పొలాకీ మాస్టర్ మాట్లాడుతూ - ఎవరైనా ఆకలితో కనిపిస్తేనే మనం ఎమోషనల్ అవుతాం. అలాంటిది లక్షలాది మంది ప్రజలు ఆకలితో చనిపోయారంటే ఎంత భావోద్వేగానికి గురవుతామో ఊహించండి. రణబాలి సినిమా చూస్తూ మీరు థియేటర్స్ లో కంటతడి పెట్టుకుంటారు. విజయ్ గారు ఈ సినిమాకు ఎంతో కష్టపడ్డారు. ఆయన ఎంత మంచివారో ఆయనను కలిసివారికే తెలుస్తుంది. మైత్రీ సంస్థలో వరుసగా మూవీస్ చేస్తున్నాను. డైరెక్టర్ రాహుల్ ఈ చిత్రంలో నాకు పాటకే కాదు మాంటేజ్ సాంగ్ కు కూడా కొరియోగ్రాఫ్ చేసే అవకాశం కల్పించారు. అన్నారు.

రైటర్ ప్రమోద్ మాట్లాడుతూ - రైటర్ గా ఈ చిత్రానికి వర్క్ చేసే అవకాశం కల్పించిన డైరెక్టర్ రాహుల్ కు థ్యాంక్స్. మంచి కథను ఈ సినిమా కోసం సిద్ధం చేశాం. ఈ మూవీ టేకప్ చేసిన మైత్రీ సంస్థకు థ్యాంక్స్. అన్నారు.

కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ - అనురాగ్ పర్వతనేని అనే నా పేరులో కొండ ఉంది. నేను విజయ్ దేవరకొండ మనిషిని. అందులోనూ కొండ ఉంది. ఈ సినిమాతో నేను కో ప్రొడ్యూసర్ గా మారానంటే అందుకు విజయ్ గారికి, గోవర్ధన్ గారికి , మైత్రీ ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నా. విరోష్ ఒక పోస్ట్ పెడితే ఇండియాస్ మోస్ట్ లైక్డ్ పోస్ట్ అయ్యింది. ఒక యాడ్ చేస్తే గ్లోబల్లీ మోస్ట్ లైక్డ్ యాడ్ అయ్యింది. వారు కలిసి చేస్తున్న ఈ సినిమా కూడా ఘన విజయం సాధించాలి. ఒక్క ముద్ద అన్నం విలువ ఏంటో మా పిల్లలకు తెలియాలంటే ఈ సినిమా చూపిస్తా. మన పూర్వీకులు పిడికెడు మెతుకుల కోసం ఎంత ఇబ్బందిపడ్డారో తెలుస్తుంది. అన్నారు.

డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లాడుతూ - రణబాలి సినిమా టైమ్ లో విజయ్ అన్నను కలిసేందుకు వెళ్తే ఆయన ఈ సినిమా గురించి కొన్ని డీటెయిల్స్ చెప్పారు. మన మట్టిలో పుట్టిన ఇలాంటి ఒక వీరుడి కంటే గొప్ప వ్యక్తి ఎవరుంటారు అనిపించింది. మనల్ని కొన్ని దశాబ్దాల పాటు వేధించిన బ్రిటీషర్స్ ను ఎదురించిన గొప్ప వీరుడు రణబాలి. ఇలాంటి గొప్ప చారిత్రక నేపథ్య చిత్రాన్ని మన ముందుకు తీసుకొస్తున్న రాహుల్ అన్నకు థ్యాంక్స్. మైత్రీ లాంటి గొప్ప సంస్థ ఈ సినిమాను రాజీ పడకుండా నిర్మించింది. రశ్మిక తన మ్యాజికల్ స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు యాడ్ చేశారు. ఇలాంటి హానెస్ట్, ఇంటెన్స్ కథ దొరికితే విజయ్ లాంటి గొప్ప నటులు ఎంత బాగా పర్ ఫార్మ్ చేస్తారో మనం రణబాలి సినిమాలో చూడబోతున్నాం. అన్నారు.

డైరెక్టర్ శౌర్యువ్ మాట్లాడుతూ - రణబాలి ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమాను ఈ నెల 16న థియేటర్స్ లో చూసేందుకు వెయిట్ చేస్తున్నా. నేను విజయ్ తో చేస్తున్న సినిమా ఇంకా స్టార్ట్ కాలేదు. రౌడీ జనార్ధన తర్వాత మా మూవీ మొదలుపెడతాం. ఈ సినిమాను గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తున్న మైత్రీ సంస్థకు నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. అన్నారు.

డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ - డైరెక్టర్ రాహుల్ 2015లో నాకొక కథ చెప్పారు. ఆయన మంచి దర్శకుడు అవుతారని అప్పుడే ఊహించాను. అదే ఇయర్ లో విజయ్ ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో నటించి ఆకట్టుకున్నారు. మైత్రీ సంస్థ కూడా దాదాపు అదే టైమ్ లో ఇండస్ట్రీలోకి వచ్చింది. రశ్మిక కెరీర్ కూడా అదే టైమ్ లో స్టార్ట్ అయ్యింది. ఈ రోజు వీళ్లంతా కలిసి ఇంత పెద్ద ప్రెస్టీజియస్ మూవీ చేయడం హ్యాపీగా ఉంది. రణబాలి చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ - విజయ్ దేవరకొండ ఎప్పుడూ స్టారే. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు ఉన్న క్రేజ్ విజయ్ కు ఉంది. రశ్మిక నటిస్తే ఒక హీరో నటించినంత క్రేజ్ ఏర్పడుతుంది. రశ్మిక, విజయ్ ఈ సినిమాను తమ వెడ్డింగ్ గిఫ్ట్ గా ప్రేక్షకులకు ఇవ్వబోతున్నారు. రాహుల్ ఈ సినిమాను ఎంతో గొప్పగా రూపొందించారు. మా మైత్రీ సంస్థకు ఇరుముడి తర్వాత రణబాలి మరో పెద్ద విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ - విజయ్ గురించి మాట్లాడాలంటే నాకు ఖుషి సినిమా రోజులు గుర్తొస్తాయి. రణబాలి రిలీజైన 16వ తేదీన విజయ్ ఇంటికి వెళ్లి ఆయనకు కంగ్రాట్స్ చెప్పాలని ఉంది. రణబాలి లాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి. అప్పట్లో అల్లూరి సీతారామరాజు, మన జనరేషన్ లో ఆర్ఆర్ఆర్..అలా ఒక గొప్ప దేశభక్తి ఉన్న చిత్రమిది. టెక్నికల్ గా, స్క్రిప్ట్ పరంగా ఈ సినిమాను ఎంతో క్వాలిటీగా రూపొందించారు డైరెక్టర్ రాహుల్. రాహుల్ లోని ప్యాషన్ ఈ సినిమాలో కనిపిస్తోంది. రణబాలి లాంటి సినిమా చేయడం ఈజీ కాదు. ఒక్క వీఎఫ్ఎక్స్ షాట్ రాకున్నా రెండు మూడు నెలలు సినిమా ఆగిపోతుంది. ప్రతి దర్శకుడు రశ్మికతో సినిమా రూపొందించాలని కోరుకుంటున్నారు. అంత గొప్ప పర్ ఫార్మర్ రశ్మిక. మీ కోసం ఒక గ్రేట్ స్క్రిప్ట్ రెడీ చేస్తాను. మైత్రీ రవి గారు, నవీన్ గారు ఉండటం వల్లే మాలాంటి ఎంతోమంది దర్శకులు తమ విజన్ ను తెరపైకి తీసుకురాగలుగుతున్నారు. అన్నారు.

ప్రొడ్యూసర్ నవీన్ యెర్నేని మాట్లాడుతూ - రణబాలి లాంటి సినిమాను నిర్మించే అవకాశం అరుదుగా వస్తుంటుంది. మాకు ఎంతో సంతృప్తినిచ్చిన చిత్రమిది. ఇలాంటి గొప్ప కథను మా దగ్గరకు తీసుకొచ్చిన డైరెక్టర్ రాహుల్ కు థ్యాంక్స్. విజయ్, రశ్మిక వివాహం తర్వాత ఫస్ట్ చేస్తున్న సినిమా మాదే కావడం అదృష్టంగా భావిస్తున్నాం. మా మూవీకి వర్క్ చేసిన కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్. ఈ నెల 16న థియేటర్స్ కు వచ్చి మా సినిమా చూడాలని కోరుతున్నాం. అన్నారు.

ప్రొడ్యూసర్ రవిశంకర్ మాట్లాడుతూ - రణబాలి సినిమా ఎందుకు చూడాలంటే ఇది మన కథ, మన కల్చర్ తో రూపొందిన సినిమా. మనకు తెలియని చరిత్రను చూపించే సినిమా. మన తెలుగు వీరుడి గొప్పదనం చెప్పే సినిమా. ఒక అల్లూరి, ఒక కొమరం భీమ్ లా మన తెలుగు హీరో రణబాలి. ఆ సినిమాల రేంజ్ లో మా రణబాలిని కూడా హిట్ చేయాలని కోరుకుంటున్నా. జానపదంతో మొదలయ్యే ఈ సినిమా అదే జానపదంతో ముగుస్తుంది. మా విజయ్, రశ్మిక మధ్య వచ్చే డ్రామా, కెమిస్ట్రీ బాగా ఆకట్టుకుంటుంది. ఇరుముడిలా ఒక డివైన్ ఎలిమెంట్ కూడా ఉంది. ఇవన్నీ కలిసి రణబాలి మీ అందరికి బాగా నచ్చుతుంది అందులో సందేహం లేదు. మా బంగారుకొండ విజయ్ దేవరకొండకు ఆయన పడిన కష్టానికి ఈ సినిమాతో పెద్ద హిట్ రావాలని కోరుకుంటున్నా. రశ్మికతో మా సంస్థకు పాన్ ఇండియా హిట్స్ ఉన్నాయి. వీళ్లతో మళ్లీ మళ్లీ మూవీస్ చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నా. అన్నారు

డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ - నేను ఫస్ట్ కథ చెప్పిన హీరో విజయ్. ఆయన పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, గీత గోవిందం వంటి హిట్స్ తర్వాత కూడా మాతో అంతే ప్రేమగా స్నేహంగా ఉండేవారు. సక్సెస్ లో మారని హీరో విజయ్. నేను ఆయన కలిసి చేసే సినిమా స్పెషల్ గా ఉంటుంది. విజయ్, రశ్మిక జంట చాలా బాగున్నారు. రణబాలి లాంటి కథను రాసి, దాన్ని విజువల్ గా ఊహించి తెరపైకి తీసుకురావడం చాలా గ్రేట్. అందుకు రాహుల్ కు హ్యాట్సాఫ్ చెబుతున్నా. మైత్రీ సంస్థకు ఈ సినిమా మరో మంచి విజయం అందించాలి. అన్నారు.

డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ మాట్లాడుతూ - మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఒక సముద్రం. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ఒక బిగ్ పార్ట్ గా ఈ ప్రొడక్షన్ హౌస్ ఉందంటే కేవలం వ్యాపారమే కాదు అంతకుమించిన మంచితనం, అనుబంధం అందరితో ఏర్పర్చుకోవడం వల్లే. అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఆకలి, అన్నం అనే దగ్గర ఈ కథ మొదలైంది. ఆకలి తీరితే జననం, లేకుంటే మరణం. ఈ ఆకలిని ఆయుధంగా మలుచుకుని పరాయి దేశం వాళ్లు మనల్ని 250 ఏళ్లు ఇష్టం వచ్చినట్లు పాలించారు. ఆ చరిత్రను మనకు తెలియకుండా చేశారు. ఆ మరుగున పడిన చరిత్ర గురించి చదివినప్పుడు ఇలాంటి కథను మన ప్రజలకు చెప్పాలి, లేకుంటే దర్శకుడిగా నా ప్రయత్నం వృథా అనిపించింది. ఆ మరుగున పడిన చరిత్ర గురించి తెలుసుకున్నప్పుడు ఎంతో డిస్టర్బ్ అయ్యాను. ఎవడో మన చరిత్రను మార్చేసి, చెప్పినట్లు మనం బతుకుతున్నాం. మనం మనల్ని తక్కువ చేసుకుని చూస్తుంటాం. కానీ ఈ చరిత్రను తెలుసుకుంటే మనం ఎంత గొప్పవాళ్లమో అర్థమవుతుంది. మన పాఠ్యపుస్తకాల్లోనూ మన చరిత్రను సరిగ్గా చెప్పలేదు. అందుకే మన చరిత్రను మనమే చెప్పుకుందాం. మన చరిత్రను మనమే షేర్ చేసుకుందాం. అలా మొదలైన ప్రయాణమే రణబాలి. నా బ్రదర్ ప్రమోద్ ఈ కథ గురించి నాకు మొదట చెప్పాడు. సీమలో పుట్టిన వ్యక్తిని నేను. మనం పుట్టిన నేల గురించి ప్రతి ఒక్కరికీ జ్ఞాపకాలు ఉంటాయి. ఆ జ్ఞాపకాలను ఒక సినిమా చేద్దామని అనుకున్నాను. ఆ క్రమంలో నాలుగేళ్లు గడిచిపోయాయి అనేది కూడా నాకు తెలియలేదు. పిచ్చిపట్టినట్లు నన్ను కదిలించే కథ కావాలనుకున్నాను. అలాంటి కథ రణబాలితో దొరికింది. ఈ సినిమాకు మైత్రీ సంస్థ నుంచి మొదలు మా అదృష్టం కొద్దీ మంచి కాస్ట్ అండ్ క్రూ దొరికారు. విజయ్, రశ్మిక పెళ్లి చేసుకోబోతున్నారు అనే విషయం నాకు రణబాలి సినిమా కొంత షూట్ జరిగే వరకు తెలియదు. అప్పటికే మా సినిమాలో వీళ్ల పెళ్లి చేశాం. ఆ పోస్టర్ రిలీజ్ చేశాం. ఆ పోస్టర్ చూసి సెట్ లో ఉన్న అందరూ చూడముచ్చటగా ఉన్నారు జంట అన్నారు. విజయ్, రశ్మిక ఈ చిత్రంలో భార్యా భర్తల్లా నటించారు. వాళ్ల నటన ఈ సినిమాకు హైలైట్ గా నిలుస్తుంది. జయమ్మగా రశ్మిక అద్భుతమైన నటనను ఈ సినిమాలో చూస్తారు. నా ఫస్ట్ సినిమా టాక్సీవాలా హీరో విజయ్, ఇప్పుడు నా రణబాలి. ఈ కథ అనుకున్నప్పుడు ఒక వీరుడి లాంటి కటౌట్ కావాలి. ఆ హీరో ఎవరంటే విజయ్ దేవరకొండ. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటవిశ్వరూపం చూస్తారు. రాయలసీమ యాస చెప్పడం కష్టం. కానీ రణబాలిగా విజయ్ చెప్పే డైలాగ్స్ ఎంత బాగా చెప్పాడు అనిపిస్తాయి. మా సినిమాకు యు ఎ సర్టిఫికెట్ వచ్చింది. మీ పిల్లలకు రణబాలి చూపించండి. అన్నారు.

హీరోయిన్ రశ్మిక మందన్న మాట్లాడుతూ - కొన్ని నెలల తర్వాత మిమ్మల్ని కలుస్తున్నాను. జయమ్మగా మీరు చేస్తున్న రీల్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. రణబాలి సెట్ లో టీమ్ అంతా నెలలు నెలలు హార్డ్ వర్క్ చేసేవారు. నేను నా క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేసేందుకు నాలుగైదు రోజులు షెడ్యూల్ కోసం వెళ్లాను. అలాంటి టైమ్ లో వాళ్లు చేసే హార్డ్ వర్క్ చూస్తే భయమేసేది. రణబాలి కోసం ఈ టీమ్ ఎంత కష్టపడ్డారో చూసిన మొదటి ఆడియెన్ ను నేను. ఈ సినిమా కోసం థియేటర్ కు వెళ్తే మీరు మరో ప్రపంచంలో అడుగుపెడతారు. ఏ సినిమా చేయాలన్నా అది రాసిపెట్టి ఉండాలని నమ్ముతాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు అదృష్టంగా భావించా. నాకు, విజయ్ కు ఇది చాలా ఇంపార్టెంట్ ఫిలిం. నేను విజయ్ కలిసి గీత గోవిందం, డియర్ కామ్రేడ్ చేశాం. అవి లవ్ స్టోరీస్ కానీ రణబాలి లో లవ్ స్టోరీ ఉండదు. కానీ అద్భుతమైన లవ్ ట్రాక్ ఉంటుంది. రణబాలి లవ్ స్టోరీ మూవీ కంటే చాలా చాలా పెద్దది. మేము లవ్ స్టోరీ మూవీ కూడా చేస్తాం. జయమ్మ అనే పాత్ర మీ మనసుల్లో ఉండిపోతుంది. రణబాలి నెక్ట్స్ లెవెల్ సక్సెస్ అందుకోనుంది. మైత్రీ సంస్థ మా హోమ్ బ్యానర్ లాంటిది. మనం మరిన్ని మూవీస్ చేయాలి. అన్నారు.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - ఈ రోజు ఈవెంట్ కు వచ్చిన నా డైరెక్టర్స్ అందరికీ థ్యాంక్స్. వాళ్లలో కొందరితో వర్క్ చేశా. మరికొందరితో చేయబోతున్నా. మీలాంటి మంచి డైరెక్టర్స్ వల్లే నేను రోజూ హ్యాపీగా షూట్ కు వెళ్తున్నా. తిరుపతి బ్రహ్మోత్సవాలు, తెలంగాణలో బతుకమ్మ పండుగ, విజయవాడలో ఉత్సవాలు మొదలయ్యాయి, పిల్లలకు హాలీడేస్ మొదలయ్యాయి. అంతటా ఒక పండుగ వైబ్ ఉంది. ఈ నెల 16న తెలుగు చిత్ర పరిశ్రమ గర్వపడేలా రణబాలి వస్తోంది. రాహుల్ తన నెక్ట్స్ మూవీ రూరల్ పీరియాడిక్ యాక్షన్ మూవీ చేయాలనుకున్నప్పుడు ఆయన ఊరికి వెళ్లి అక్కడ కథలు వింటూ, జాతరలు, పండుగలు చూస్తూ. ఆ జాతరలో చెప్పే బుర్రకథలు, జానపదాలు వింటూ అందులోని వీరుల గురించి తెలుసుకున్నాడు. వాటి నుంచి ఒక భారీ నేపథ్యమున్న సినిమాను ఊహించాడు. ఈ సినిమా గురించి వర్క్ చేస్తుంటే చరిత్రలో దాచిన కొన్ని అధ్యాయాల గురించి రాహుల్ తెలుసుకున్నాడు. అప్పుడు ఈ రణబాలి సినిమాకు ఒక గొప్ప పర్పస్ ఏర్పడింది. రాహుల్ నాతో ఒక రూరల్ మాస్ సినిమా చేసినా, ఒక హిస్టారికల్ యాక్షన్ సినిమా చేసినా ఇంత మజా వచ్చి ఉండేది కాదేమో. రాహుల్ తను చెప్పాలనుకున్న పీరియడ్ యాక్షన్ ఫిలిం, ఒక పర్పస్ ఫుల్ ఎలిమెంట్ ఏదీ వదలకుండా బ్యూటిఫుల్ గా స్క్రిప్ట్ చేసి రణబాలి సినిమా రూపొందించాడు. రాహుల్ తన కెరీర్ కొనసాగించడానికి సినిమాలు చేయడు, కొన్ని గొప్ప కథలు చెప్పేందుకు సినిమాలు రూపొందిస్తాడు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గారు సూపర్ ఎల్ నినో ప్రభావం గురించి చెప్పారు. ప్రజల్ని జాగ్రత్తగా ఉండమన్నారు. సరిగ్గా 150 ఏళ్ల క్రితం సూపర్ ఎల్ నినో వచ్చింది. అదే గ్రేట్ మద్రాస్ ఫామైన్. ఆ టైమ్ లో బ్రిటీషర్స్ చేసిన ఘోరాల వల్ల ఆ మహా కరువు 80 లక్షల మంది చావుకు కారణమైంది. ఒక సైకిల్ లా ఆ ఎల్ నినో రిపీట్ అవుతున్నా, మనం మన పూర్వీకులు చూసిన బాధలు చూడకూడదు. అందుకే మనం నీళ్లు, కరెంట్, ఫుడ్ ను జాగ్రత్తగా వృథా చేయకుండా చూసుకోవాలి. సీఎం గారు చెప్పారంటే అది చాలా ముఖ్యమైన విషయం. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించండి. ఎన్ని కష్టాలు వచ్చినా ముందుకు వెళ్లే దమ్ము మన ఇండియన్స్ లో ఉంది. టాక్సీవాలా సినిమాను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. అయితే రిలీజ్ టైమ్ కు చాలా ఇబ్బందులు ఎదురొచ్చాయి. అప్పటికి నా నోటా మూవీ సరిగ్గా ఆడలేదు. నేను మళ్లీ పుంజుకుంటా అని ఒక లేఖ రాశాను. ఆ మాట నిలబెట్టుకుంటూ టాక్సీవాలా సక్సెస్ మీట్ లో మాట్లాడాను. రాహుల్.. రణబాలితో నాకు అలాంటి మరో వేదిక ఇవ్వబోతున్నావు. మన మీద మనకు నమ్మకం, చేసే పనిలో ప్రాణం పెట్టి కష్టపడటం ఈ రెండే మన చేతిలో ఉంటాయి. తెలుగు సినిమా గ్లోబల్ గా పేరు తెచ్చుకోవడంలో మైత్రీ సంస్థ పాత్ర కీలకంగా ఉంది. కథ నచ్చితే చాలు గొప్పగా స్క్రీన్ మీదకు ప్రొడక్ట్ తీసుకొస్తారు. మా కెరీర్ లో అజయ్ అతుల్ ఏందయ్యా సామీ అనే ఫరెవర్ క్లాసిక్ సాంగ్ ఇచ్చారు. రశ్మికతో నేను చేస్తున్న మూడో చిత్రమిది. నటిగా, పర్సన్ గా తను ఎంతో ఎదిగింది. రశ్మిక ఒక రోబోలా కష్టపడుతుంది. రశ్మిక సంపాదించిన గుర్తింపు చూసి గర్వపడుతుంటా. ఈ సినిమాకు రశ్మిక అవసరం. ఈ చిత్రంలో రణబాలి, రశ్మిక జంట ఇచ్చే ఇంపాక్ట్ కు రశ్మిక అయితేనే న్యాయం చేయగలుగుతుంది. ఈ నెల 16న థియేటర్స్ లో కలుద్దాం. సినిమా రిలీజ్ తర్వాత విజయవాడ, అనంతపూర్ వస్తాం. అన్నారు.

నటీనటులు - విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు

టెక్నికల్ టీమ్

---

బ్యానర్ - మైత్రీ మూవీ మేకర్స్
సమర్పణ - గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్
ప్రొడ్యూసర్స్ - నవీన్ యెర్నేని, రవిశంకర్
స్టోరీ, డైరెక్షన్ - రాహుల్ సంకృత్యన్
కో ప్రొడ్యూసర్స్- అనురాగ్ పర్వతనేని, శివ్ చనన
సీఈవో - చెర్రి
మ్యూజిక్ - అజయ్ - అతుల్
డీవోపీ - నీరవ్ షా, జిష్ణు భట్టాజిష్ణు భట్టాచర్జీ
రైటర్ - ప్రమోద్ తమ్మినేని
ప్రొడక్షన్ డిజైనర్ - శివం రావు నాగసాని
ఎడిటర్ - కార్తీక శ్రీనివాస్ ఆర్
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - ఆర్ చంద్రశేఖర్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - చెంబోలు సాయి ఆదిత్య
కొరియోగ్రఫీ - కృతి మహేశ్
కాస్ట్యూమ్ డిజైనర్ - అర్చన రావు
ఆర్ట్ డైరెక్టర్ - విఠల్ కోసనం
వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ - సునీల్ రాజు చింత
యాక్షన్ కొరియోగ్రాఫర్స్ - యెన్నిక్ బెన్, ఆండీ లాంగ్
గ్యుయెన్, రాబిన్ సుబ్బు
సౌండ్ డిజైనర్ - రఘునాథ్ కెమిశెట్టి
పబ్లిసిటీ డిజైనర్ - కబిలన్ చెల్లయ్య
పీఆర్ఓ - సురేష్ ( ఎస్ కె మీడియా )
మార్కెటింగ్ - ఫస్ట్ షో

# 2026వ ఏడాదికి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అవార్డును గెలుచుకున్న ప్రముఖ టాలీవుడ్ నటుడు ఆలీ...

**జన తెలంగాణ సినిమా**




టాలీవుడ్‌లో ఎన్నో అవార్డులు రివార్డులతో ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్న నటుడు ఆలీ. కమెడియన్‌గా క్యారెక్టర్ యాక్టర్‌గా టీవి హోస్ట్‌గా తన టాలెంట్‌ను నిరూపించుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు ఆలీ. 1100 సినిమాలకు పైగా నటించిన ఆయన ప్రస్తుతం క్యారెక్టర్ నటునిగా ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయన ప్రతిభను గుర్తించిన అబ్దుల్ కలాం ఫౌండేషన్ మరియు పర్వాజ్ మీడియా గ్రూప్ వారు 2026 సంవత్సరానికిగాను బిగ్ ఎంటర్‌టైనర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఆలీకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డిల్లీలో జరిగిన అవార్డుల వేడుకలో తెలుగు నటుడైన ఆలీ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే చేతుల మీదుగా ఈ ప్రిస్టేజియస్ డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు తనను వరించటం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు ఆలీ. ఈ కార్యక్రమంలో సినిమా రంగానికే కాకుండా అనేక విభాగాల్లో పనిచేసిన నిపుణులకు అవార్డులను అందచేశారు అవార్డుల కమిటీవారు. నన్ను ఈ అవార్డుకి సెలెక్ట్ చేసిన కమిటీకి నా ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు ఆలీ.

# కుటుంబాలకు భరోసా.. నిత్యావసరాలకు అండగా రష్మిక 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ'




హైదరాబాద్: ప్రముఖ నటి రష్మిక దేవరకొండ తన దాతృత్వాన్ని చాటనున్నారు. 400 కుటుంబాలను ఏడాది పాటు దత్తత తీసుకునేందుకు 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ' కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, అనంతపురం, బెంగళూరు, చెన్నై, కొచ్చిన్, కొడగు, విజయవాడ నగరాల్లోని పేద కుటుంబాలకు ఆమె సహాయం అందించనున్నారు. ఆయా కుటుంబాల ఖర్చుకు భరోసా.. నిత్యావసరాలకు అండగా నిలవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా ఒక్కో కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసరాలను అందించనున్నారు. వీటిలో బియ్యం, గోధుమపిండి, వంటనూనె, మూడు రకాల పప్పులు, సోయా చంక్స్‌తో పాటు ఇతర నిత్యావసరాలు ఉంటాయి.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775